సహజీవన భావనల పావురాయి

# గీటురాయి

వారపత్రిక 24-5-2024 15/-

# ఝూట్ బోలో



## హజ్ యాత్రలో అసలు లక్ష్యాన్ని మరిచిపోరాదు




అలీఘర్ ముస్లిం యూనివర్శిటీకి మొదటి మహిళా వైస్ ఛాన్సలర్

**నయీమా ఖాతూన్**



సహజీవన భావనల సొబగులాయి
గీటురాయి
వారపత్రిక
GEETURAI WEEKLY
Sandesha Bhavanam, Lakkadkot,
Chatta Bazar, Hyderabad-500 002.
Ph: 040-24564583; 24576237
Email : geeturaiweekly@gmail.com
Website: www.tiptrust.in; geeturai.in

సంపుటి: 46 సంచిక: 21 హైదరాబాద్
శుక్రవారం 24 మే 2024 రూ.15-00
15 జీఖఅదహ్ 1445 హిజ్రీ

**తొలిగీటు**

మనిషి లజ్జను
వదిలేయడం, పిసినారితనం
ప్రదర్శించడం ద్వారా
అల్పుడవుతాడు.

– మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం)

**సంపాదకులు**
**ఎస్.ఎమ్. మలిక్**

**అసోసియేట్ ఎడిటర్**
**అబ్దుల్ వాహెద్**


**ఎడిటోరియల్ ఇన్‌ఛార్జి**
**ముహమ్మద్ ముజాహిద్**

**సబ్ ఎడిటర్**
**యాఖూబ్ షరీఫ్**

**గ్రాఫిక్స్**
**ఎల్. లక్ష్మీనారాయణ**
**ముహమ్మద్ రఫీఖ్**

**సర్క్యులేషన్ మేనేజర్**
**అబ్దుల్ జలీల్, 9704317015**

Edited, Printed & Published by S.M. Mallick on behalf of Telugu Islamic Publications, Typeset at "Geeturai Graphics", Printed at Cosmic Printers, Lakkadkot, Hyderabad-2, RNI R.No.37796/81, Postal Regn. No.HSE/422/2023-2025 Phone: 24564583. **e-mail: geeturaiweekly@gmail.com**



28

**అధికారం ఒక అమానత్ (ట్రస్ట్)**

# లోపల...

నూట నలభై కోట్ల ప్రజానీకం కోరేదేమిటి? ...... 04
ఝూట్ బోలో ...... 05
చరితార్థులు–2 : అబ్దుల్ రషీద్ సిద్ధిఖీ ...... 09
విచక్షణా ప్రమాణం – 30 ...... 10
అలీఘర్ ముస్లిం యూనివర్సిటీకి మొదటి మహిళా వైస్ ఛాన్సలర్ ...... 13
బడిపంతులు ...... 14
అల్లాహ్ అస్తిత్వాన్ని చాటిచెప్పే ఆధారాలు ...... 15
వెలుగుబాట (తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్ అనువాదం) ...... 18
అడుగుజాడలు ...... 19
హజ్ యాత్రలో అసలు లక్ష్యాన్ని మరిచిపోరాదు ...... 20
ఇస్లామీయ ఉద్యమంలో ప్రేరకానికి గల ప్రాముఖ్యత ...... 24
అక్రమ సంపాదన – ఇహపర లోకాల వినాశనం ...... 27
మానవాళి మార్గదర్శి దివ్యఖుర్‌ఆన్ ...... 30

## సిగ్గు లేకపోతే సరి...




పాచిపోయిన లడ్డూకై
ఎగబడుతూ నక్కలు
వారణాసి కెళ్ళాయట
రెండు భజన చెక్కలు!
సిగ్గులేదు షరం లేదు
కొంతమంది నేతలకు
పొంతనే ఉండదంట
మాటలకు చేతలకు!!

– యం.డి. ఉస్మాన్ ఖాన్

## ఆలోచన

# నూట నలభై కోట్ల ప్రజానీకం కోరేదేమిటి?

**ప్రధాని మోడీ** మహారాష్ట్రలో మాట్లాడుతూ తనకు 140 కోట్ల ప్రజల ఆశీర్వాదాల బలం ఉందన్నారు. ఆయన పలుమార్లు 140 కోట్ల మంది ప్రజలు తన వెంట ఉన్నారన్నట్లు మాట్లాడుతుంటారు. తనను విమర్శించడమంటే 140 కోట్ల మంది ప్రజలను విమర్శించడమే అన్నట్లు ఇండియా టీవీతో మాట్లాడుతూ చెప్పారు. ఆదిలాబాద్ ర్యాలీలో మాట్లాడుతూ 140 కోట్ల ప్రజలు తన కుటుంబం అన్నారు. 140 కోట్ల ప్రజల ఆశీర్వాదాలు తనకు సురక్షా కవచాలని కూడా చెప్పారు. ఆయన గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరు కోట్ల గుజరాతీలు తన వెంట ఉన్నారనేవారు. ఇప్పుడు 140 కోట్ల భారతీయులంతా తన వెంట ఉన్నారన్నట్లు మాట్లాడుతున్నారు.

బీజేపీకి ఓటు వేసిన వారిని మోడీ వెంట ఉన్నవారిగా, మోడీని సమర్థించేవారిగా మనం లెక్కించేదయితే, 2019లో బీజేపీకి 37.36 శాతం ఓట్లు వచ్చాయి. మొత్తం ఓటర్ల సంఖ్య 91 కోట్ల 20 లక్షలు. అంటే దాదాపు 22 కోట్ల 80 లక్షల మంది బీజేపీకి ఓటు వేశారు. అంతే తప్ప 140 కోట్ల మంది మొత్తం భారతీయులు ఆయనకే జై కొడుతున్నారని కాదు.

గమనించవలసిన మరో విషయమేమిటంటే, ఈ ఎన్నికల్లో మోడీ ప్రసంగాలను గమనిస్తే ఆయన ముస్లిములకు వ్యతిరేకంగా చెప్పిన మాటల వల్ల స్పష్టంగా ఆయన ముస్లిములను తన వారుగా తనకు మద్దతిచ్చేవారుగా భావించడం లేదని తెలుస్తుంది. అంటే దేశంలోని 14 శాతం ముస్లిం జనాభా ఆయన వెంట లేదు.

ఈ ఎన్నికల్లో ఆయన ప్రసంగాలను గమనిస్తే 140 కోట్ల భారతీయులు అనే మాట చాలా అసంబద్ధంగా వినిపిస్తోంది. ఒక పెద్ద సమూహాన్ని ఆయన పరాయివారిగా చిత్రిస్తూ, విలన్లుగా చూపిస్తూ చేస్తున్న ప్రచారం తర్వాత కూడా ఆయన 140 కోట్ల మంది భారతీయులు తన వెంట ఉన్నారని ఎలా చెప్పుకోగలరు.

ఇటీవల ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ దళిత్ స్టడీస్ అధ్యయనం ఒకటి వచ్చింది. ఈ అధ్యయనం ప్రకారం యస్టీ, యస్సీ, ముస్లిములకు ఆస్తిపాస్తుల యాజమాన్యాలు చాలా తక్కువగా ఉన్నాయి. సంపద యాజమాన్య హక్కులు చాలా వరకు ఆధిపత్య కులాల చేతుల్లోనే ఉన్నాయి. ఆ తర్వాత కొద్దో గొప్పో మెరుగైన స్థితిలో బీసీలున్నారు. ఇటీవల మోడీ సంపద పంపిణీ గురించి చేసిన ప్రసంగాల తర్వాత ఈ అధ్యయనం మరింత ప్రాముఖ్యం సంతరించుకుంది.

దేశంలో సంపదపై యాజమాన్య హక్కులు కొన్ని సముదాయాల చేతుల్లోనే ఉన్నాయన్నది ఒక చేదు వాస్తవం. ఆదాయాల్లో అసమతుల్యం అత్యధికంగా ఉందన్నది మరో చేదు వాస్తవం. ఈ అసమతుల్యాన్ని సరిదిద్దడానికి మోడీ చేసిన ప్రయత్నం అంటూ ఏదీ కనిపించదు. పైగా దేశంలో సంపద అంతా కొంతమంది కార్పోరేట్ల చేతుల్లోకి వెళ్ళిపోవడం ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత ఎక్కువయ్యింది. దేశంలో 80 కోట్ల మంది పేదలు 5 కిలోల బియ్యం కోసం రేషను క్యూల్లో నిలబడే పరిస్థితి ఉంది.

వీటన్నింటిని చూస్తే 140 కోట్ల మంది ఆశీర్వాదాలు తనకు ఉన్నాయని, దేశంలోని 140 కోట్ల మంది ప్రజలంతా తననే సమర్థిస్తున్నారన్నట్లు మోడీ చెప్పే మాటల్లో నిజమెంత?

అబ్దుల్ వాహెద్

# ఝూట్ బోలో



**ఇప్పటి వరకు** ప్రధాని మోడీ ఇంటర్వ్యూలు ఇచ్చింది చాలా తక్కువ. ఇచ్చిన ఒకటి రెండు ఇంటర్వ్యూల్లో కూడా గొప్ప గొప్ప జర్నలిస్టులుగా లేబిళ్ళు తగిలించుకున్నవాళ్ళు ఆయన్నడిగిన ప్రశ్నలు మామిడి పండ్లు కోసి తింటారా, రసం జుర్రుకుని తింటారా? మీ పర్సులో డబ్బులెన్ని ఉంటాయి? మీ ఉత్సాహానికి కారణమేమిటి? వంటి ప్రశ్నలే వినవచ్చాయి. ఇప్పుడు మరోసారి ప్రధాని మోడీ మరో ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో రాజస్థాన్ బాన్స్ వారలో ప్రధాని ఏప్రిల్ 21వ తేదీన ఇచ్చిన ప్రసంగం గురించి ప్రశ్నిస్తే ఆయన ఇచ్చిన జవాబు విన్నవారి తలతిరిగిపోయి ఉంటుంది. కొంతకాలం క్రితం అయితే భజనమీడియా ఈ మాటలను మాస్టర్ స్ట్రోక్ అనేదేమో. కాని ఇప్పుడు ఆ పని చేయలేదు.

ఆ ప్రసంగంలో ప్రధాని మోడీ ముస్లిములను ఉద్దేశించి చొరబాటుదారులు, అధికసంతానం కలిగినవారని చేసిన వ్యాఖ్యలపై ప్రశ్నకు మోడీ సమాధానమిస్తూ "నాకు ఆశ్చర్యంగా ఉంది. అధికసంతానం అనే మాటకు ముస్లిములతో ఎందుకు జతచేస్తున్నారు. ముస్లిముల పట్ల ఎందుకు ఇలా పక్షపాతంగా మాట్లాడుతున్నారు. దేశంలో పేద ప్రజలందరి సమస్య ఇది. వాళ్ళు తమ పిల్లలకు చదువు చెప్పించడం కష్టం. పేదరికం ఉన్నప్పుడు ఏ మతం వారిలో అయినా ఎక్కువ పిల్లలు ఉంటారని" చెప్పారు.

తానసలు మతం పేరు ఎత్తలేదని, హిందువుల పేరు లేదా ముస్లిముల పేరు ఎత్తలేదని కూడా అన్నారు. తానసలు హిందూ ముస్లిం రాజకీయాలు చేయనే చేయనని బల్లగుద్ది మరీ చెప్పారు.

తనదే అసలైన సెక్యులరిజమని, తాను దేశంలో ప్రజలందరికీ అవసరమైన సదుపాయాలన్నీ కల్పించానని చెప్పారు. ఈ ఇంటర్వ్యూ చేసిన జర్నలిస్టు రుబికా లియాకత్ కూడా ఆ మాటలకు తందాన పలుకుతూ మాట్లాడింది. భజనమీడియా నుంచి అంతకన్నా ఎక్కువ ఆశించలేము.

క్లుప్తంగా చెప్పాలంటే, మోడీ తాను ముస్లిములను ఉద్దేశించి అధికసంతానం కలిగిన వారని, చొరబాటుదారులని చెప్పలేదు. ఆయన ఎన్నడూ హిందూ ముస్లిం రాజకీయాలు చేయలేదు.

ఇంత పెద్ద అబద్ధం ఇంత తేలిగ్గా ఎవరైనా ఎలా చెప్పగలరు. మోడీ హెూతో ముంకిన్ హై.

రాజస్థాన్ బాన్స్ వార ప్రసంగంలో మోడీ చొరబాటుదారులని, అధికసంతానం కలిగిన వారని చెప్పిన మాటలు ఖచ్చితంగా ముస్లిములను ఉద్దేశించినవే అన్నది మెడ మీద తల ఉన్న ప్రతి ఒక్కరికీ అర్థమవుతున్న విషయం. ఈ ఇంటర్వ్యూలో కూడా మోడీ కేవలం అధికసంతానం గురించి మాట్లాడుతూ తాను ముస్లిములను ఉద్దేశించి చెప్పలేదని అన్నారే కాని చొరబాటుదారులని చెప్పింది ఎవరినో వివరించలేదు. బాన్స్ వార ప్రసంగంలో మోడీ కాంగ్రెసు మేనిఫెస్టో గురించి మొదట మాట్లాడారు. కాంగ్రెసు ఆస్తులను పంచిపెడతానని చెప్పిందన్నారు. కాంగ్రెసు మీ బంగారం, మీ మహిళల మంగళసూత్రాలు లాక్కుని వాళ్ళకు పంచేస్తుందన్నారు. ఇక్కడ మంగళసూత్రాలు అని చెప్పడంలో మతప్రస్తావన లేదా? అంతేకాదు, మోడీ ఇంకా ఏమన్నారంటే, కాంగ్రెసు అధికారంలో ఉన్నప్పుడు జాతీయ సంపదపై మొదటి అధికారం ముస్లిములకే ఉందని చెప్పారని అన్నారు. ఇక్కడ స్పష్టంగా ముస్లిముల పేరు తీసుకుని మరీ చెప్పారు. అయినా హిందూ ముస్లిం రాజకీయాలు తాను చేయనని చెప్పడం ఎంత పెద్ద అబద్ధం. ముస్లిములకే జాతీయ సంపదపై మొదటి అధికారం ఉందన్నారని చెబుతూ వాళ్ళు మీ ఆస్తులను లాక్కుని అధిక సంతానం కలిగిన వారికి, చొరబాటుదారులకు పంచేస్తారని చెప్పారు. ఇక్కడ ఎవరిని ఉద్దేశించి చెప్పారో తెలియడం లేదా? స్పష్టంగా ముస్లిములను ఉద్దేశించి ఈ మాటలు చెప్పి ఇప్పుడు అబద్దాలు ఎందుకు చెబుతున్నారు. బాన్స్ వారలో మోడీ ప్రసంగం ఇస్లామోఫోబియా ప్రసంగం అన్నది స్పష్టంగా అర్థమవుతోంది.

ఒకవేళ మోడీ చెప్పిన మాటలనే తీసుకుందాం. అంటే పేదవారికి ఏ మతం వారికైనా అధికసంతానం సమస్య ఉంటుందని ఆయన ఇప్పుడు చెప్పిన వివరణను తీసుకుంటే, బాన్స్ వార ప్రసంగంలో మోడీ చెప్పదలచుకుంది ఏమిటి? కాంగ్రెసు సంపదను పేద వారికి పంచిపెడుతుందని చెప్పదలచుకున్నారా? ఎందుకంటే, ఈ ఇంటర్వ్యూలో ఆయన తాను ముస్లిములను ఉద్దేశించి చెప్పలేదని అన్నారు. అధికసంతానం అన్ని మతాల పేదల్లోను ఉంటుందని కూడా చెప్పారు. కాబట్టి ఏ మతానికి చెందిన పేదలైనా పేదవాళ్ళందరికీ కాంగ్రెస్ సంపద పంచిపెడుతుందని ఆయన బాన్స్వారలో చేసిన ప్రసంగానికి అర్థమని చెబుతున్నారా? కాంగ్రెసు కూడా అదే చెబుతుంది. పేదలకు సంపద పంచిపెడతామని చెబుతోంది. మోడీ అంబానీ, అదానీ, బడా కార్పోరేట్లకు లక్షల కోట్లు పంచిపెట్టారని, ఆ సంపదను పేదలకు పంచుతామని రాహుల్ గాంధీ అనేకసార్లు చెప్పారు. ఇప్పుడు మోడీ అదే మాటలను చెబుతున్నారు. అంటే రాహుల్ చెప్పింది నిజమే. మోడీ ప్రభుత్వం సంపన్నులకు పంచిపెట్టే ప్రభుత్వం. కాంగ్రెసు పేదలకు పంచుతానని చెబుతోంది.

అధికసంతానం అని చెప్పిన మాట ముస్లిములకు ఉద్దేశించి చెప్పింది కాకపోతే మోడీ పేదలకు సంపద పంచడాన్ని వ్యతిరేకిస్తున్న నేతగా అర్థం చేసుకోవాలి. తన మతతత్వ, విద్వేష ప్రసంగాన్ని సమర్థించుకునే క్రమంలో రాహుల్ గాంధీ చెప్పిన మాటలు నిజమే అని చెప్పకనే చెప్పినట్లయ్యింది. అధికసంతానం అనే మాట పేదలను ఉద్దేశించింది కాదని చెబితే అది ముస్లిములను ఉద్దేశించిందన్నది స్పష్టం. అంటే మోడీ అబద్ధం చెబుతున్నారన్నది నిర్వివాదాంశం. అంబానీ, అదానీలు టెంపోల్లో నల్లడబ్బు కాంగ్రెసుకు ఇచ్చారని చెప్పిన మోడీ మాటల్లో అబద్ధం స్పష్టంగా ప్రజలకు అర్థమయ్యింది. రాహుల్ గాంధీ అంబానీ, అదానీల పేరు ఇప్పుడు ఎత్తడం లేదని చెప్పిన మాట ఎంత పెద్ద అబద్ధమో దేశప్రజలందరు గ్రహించారు. ఇప్పుడు మరో పెద్ద అబద్ధంతో అబద్ధాలు చెప్పే రికార్డులను బద్దలు కొడుతున్నారు.

అధిక సంతానం అని మోడీ చెప్పిన ఈ మాటలను మరో వార్తతో కలిపి చదవడం అవసరం. మొన్నీమధ్య ప్రధానమంత్రికి ఆర్థిక సలహా మండలి ఒక నివేదిక విడుదల చేసింది. భలేగా ఎన్నికల సమయంలో పాలకపక్షానికి, ముఖ్యంగా ప్రధానికి ఉపయోగపడేలా, మతతత్వ రాజకీయాలకు అవసరమైన సామగ్రినిచ్చేలా ఈ నివేదిక వచ్చింది. దేశంలో నిరుద్యోగం, అధికధరలు, వ్యవసాయం వగైరా అనేక విషయాలకు సంబంధించిన గణాంకాలు ఎన్నడూ బయటకు రావు కాని జనాభాలో ముస్లిముల గురించి గణాంకాలు అప్పుడప్పుడు మతతత్వ శక్తులకు

అవసరమైనప్పుడు వస్తూనే ఉంటాయి. ఈ నివేదిక మతపరమైన మైనారిటీల జనాభా 1950–2015 మధ్య కాలంలో ఎలా ఉందన్న నివేదిక. నిజానికి ఈ నివేదిక 167 దేశాలకు చెందిన నివేదిక. ఆ తర్వాత భజన మీడియా ముస్లిముల జనాభా పెరిగిపోతుందని ఊదరగొట్టడం ప్రారంభించింది. ముస్లిం జనాభా దేశంలో 43 శాతం పెరిగిపోయిందని, హిందూ జనాభా 8 శాతం వరకు తగ్గిపోయిందని ప్రచారం మొదలయ్యింది. ఈ వార్త విన్న చాలా మంది హిందువులకు అమ్మో... దేశం ముస్లిం దేశంగా మారిపోతోందా? అని భయం పట్టుకునేలా ఈ వార్తలు, చర్చలు నడిచాయి. హిందూ ఖత్రేమే హై ప్రచారం హోరెత్తింది. హిందువులు మైనారిటీలు అయిపోతారని గగ్గోలు చేశారు.

గమనించవలసిన విషయమేమిటంటే, అధికారిక లెక్కలకు జనాభా గణన 2011 తర్వాత జరగలేదు. 2021లో ప్రభుత్వం జనాభా గణన చేయించలేదు. మరి 2015 వరకు లెక్క ఎలా తీసుకువచ్చారు.

1951 జనాభా లెక్కలు స్వాతంత్ర్యం తర్వాత మొదటిసారి జరిగిన జనాభా గణన. ఇందులో జమ్ము కశ్మీర్ జనాభాను లెక్కించలేదు. పాత లెక్కలనే ఇందులో తీసుకున్నారు. కశ్మీర్ ముస్లిం జనాభా అధికంగా ఉన్న రాష్ట్రమని గమనించాలి. అంతకుముందు అవిభక్త భారతదేశంలో హిందువులు దాదాపు 73 శాతం. భారత పాకిస్తాన్ దేశాలు విడిపోయిన తర్వాత భారత దేశంలో హిందూ జనాభా 85 శాతం. ముస్లిం జనాభా 9.84 శాతం. ఆ తర్వాత 2015లో హిందూ జనాభా 78.06 శాతానికి తగ్గింది. అంటే 7.82 శాతం తగ్గింది. ముస్లిం జనాభా 14.09 శాతం అయ్యింది. అంటే పెరుగుదల 43.15 శాతం అని ప్రధాని ఆర్థిక సలహామండలి లెక్కించింది. ఈ పెరుగుదల ఎందుకు చూపిస్తోందంటే జమ్ము కశ్మీర్ జనాభాను కూడా లెక్కించి కలపడం ఒక కారణం కావచ్చు. ఈ లెక్కలు చూడ్డానికి కరక్టుగానే కనిపిస్తున్నాయి. కాబట్టి ముస్లిం జనాభా పెరిగిపోతుందని రాజకీయాలు చేసే అవకాశం పూర్తిగా లభించింది. కాని గమనించవలసిన విషయమేమిటంటే, హిందూ జనాభా తగ్గలేదు. మనం 2011 జనాభా లెక్కలను మాత్రమే పరిగణనలోకి తీసుకోగలం. 1951 జనాభా లెక్కల్లో హిందువులు దేశంలో 30.4 కోట్ల మంది. 2011లో 96.6 కోట్ల మంది హిందువులున్నారు. అంటే దేశంలో హిందువుల సంఖ్య 60 కోట్లు పెరిగింది. 1951లో ముస్లిములు దేశంలో 3.5 కోట్ల మంది ఉన్నారు. 2011లో ముస్లిములు 17.2 కోట్ల మంది అయ్యారు. అంటే ఈ ఆరుదశాబ్దాల్లో ముస్లిముల సంఖ్య దాదాపు 13.7 కోట్లు పెరిగింది. అంటే ఈ ఆరుదశాబ్దాల్లో హిందువుల జనాభా తగ్గిపోలేదు. ఈ పెరుగుదల రేటును పరిశీలించినా ముస్లిములు మెజారిటీ అయిపోయే పరిస్థితి కనుచూపు మేరలో కనిపించడం లేదు.

మరిన్ని గణాంకాలు కూడా చూద్దాం. 1992లో భారత మహిళల సగటు గర్భధారణ (ఫర్టిలిటీ) రేటు 3.4. 2019లో ఈ రేటు 2 అయ్యింది.

ముస్లిము మహిళల్లో గర్భధారణ (ఫర్టిలిటీ) రేటు చూస్తే 1992లో 4.4 ఉంటే 2019లో 2.4కు పడిపోయింది.

హిందూ మహిళల్లో గర్భధారణ (ఫర్టిలిటీ) రేటు చూస్తే 1992లో 3.3 ఉంటే 2019లో 1.9 అయ్యింది.

ఫర్టిలిటీ రేటు హిందు మహిళల్లో 1992 నుంచి 2019 మధ్య కాలంలో 1.4 తగ్గింది. అదే ముస్లిం మహిళల్లో 2 పాయింట్లు తగ్గింది. అంటే హిందు మహిళల కన్నా వేగంగా ఫర్టిలిటీ రేటు ముస్లిం మహిళల్లో తగ్గుతూ వస్తోంది. అంటే సమీప భవిష్యత్తులో హిందూ మహిళల కన్నా ముస్లిం మహిళల ఫర్టిలిటీ రేటు తగ్గే సూచనలున్నాయి. అంటే ముస్లిం జనాభా పెరిగే అవకాశాలు లేవు. ఇండియస్పెండ్ వ్యాసం ప్రకారం ముస్లిం జనాభా గత 20 సంవత్సరాల్లో ఎప్పుడు లేనంతగా తగ్గుదల చూపించింది.

ముస్లిం జనాభా పెరిగిపోతోందన్న గగ్గోలు ఎన్నిసార్లు మీడియాలో విన్నాం. ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ 2022లో జనాభాలో మతపరమైన అసమతుల్యం గురించి చేసిన వ్యాఖ్యలు చాలా మందికి గుర్తుండే ఉంటాయి. జనాభా బూచీని చూపించడం, జనాభా పెరుగుదలకు ముస్లిములే కారణమన్నట్టు మాట్లాడడం, ముస్లిములను అధికసంతానం కలిగి ఉన్నవాళ్ళని వ్యాఖ్యానించడం మతతత్వశక్తులు ఎప్పటి నుంచో చేస్తూ వస్తున్న పనులే. ఇప్పుడు ఈ ఎన్నికల సందర్భంగా కూడా ప్రధానికి ఆర్థిక సలహా మండలి ఒక నివేదిక విడుదల చేసి ఇలాంటి ప్రచారానికి కావలసిన చమురు పోసింది. ఈ ప్రచారం శుద్ధ తప్పన్నది గణాంకాలతో నిరూపించడం కష్టమేమీ కాదు. కాని ఈ ప్రచారాన్నే ముస్లిములపై బురదజల్లడానికి ఉపయోగిస్తూ వచ్చారు. ప్రధాని మోడీ అధికసంతానం కలిగిన వారికి జాతీయ సంపద పంచేస్తారని చెప్పడం, ప్రధాని ఆర్థిక సలహా మండలి ఈ నివేదిక విడుదల చేయడం వీటన్నింటిని కలిపి

విశ్లేషించవలసిన అవసరం ఉంది. కాని విచిత్రమేమి టంటే, న్యూస్ 18 ఇంటర్వ్యూలో ప్రధాని అసలు తాను ముస్లిములను ఉద్దేశించి ఆ మాటలు చెప్పలేదని అనడం. ఇది విడ్డూరం. ముస్లిములను ఉద్దేశించి అనలేదనుకుంటే, ఎవరిని ఉద్దేశించి అన్నారు? దేశంలోని నిరుపేదలను ఉద్దేశించి అన్నారా? అంటే మోడీ దేశంలోని పేదలకు వ్యతిరేకి అని అర్థం చేసుకోవాలా?

కేవలం అధిక సంతానం అనే మాట మాత్రమే కాదు, చొరబాటు దారులకు పంచేస్తారని కూడా చెప్పారు. ఇక్కడ చొరబాటు దారులని చెప్పింది ఎవరిని ఉద్దేశించి. అస్సాంలో చొరబాటు దారులని, చెదపురుగులని ప్రచారం చేసి ఎన్నార్సీ చేయించారు. కాని చొరబాటుదారులు ఎంతమందిని గుర్తిం చారు? అందులో ఏ మతం వారు ఎంత మంది ఉన్నారు? మోడీ బాన్స్‌వార ప్రసంగంలో చొరబాటుదారులని ఎవరిని ఉద్దేశించి చెప్పారు. ఈ ఇంటర్వ్యూలో ఆయన వివరణ ఇవ్వలేదు. ఈ విషయాన్ని దాటవేశారు.

బాన్స్‌వార ప్రసంగానికి మూడు రోజుల ముందు ఝార్ఖండ్ లోని చాత్రాలో ప్రసంగిస్తూ ఝార్ఖండ్‌లో చొరబాటుదారుల జనాభా వేగంగా పెరుగుతుందని అన్నారు. ఇది ఎవరిని ఉద్దే శించి? ఈ మాటలు చెప్పడానికి ముందు దేశంలో యస్సీ, యస్టీ, ఓబీసీ రిజర్వేషన్లకు కోత కోసి ముస్లిములకు రిజర్వేషన్లిచ్చే స్తారని చెప్పారు. కాబట్టి ఈ ప్రసంగంలో కూడా చొరబాటు దారులంటే ముస్లిములను ఉద్దేశించి చెప్పారనే అర్థం చేసు కోవాలి. మోడీ ఉద్దేశ్యంలో ముస్లిములు లేనట్లయితే ఝార్ఖండ్‌లో జనాభా పెంచేసుకుంటున్న ఆ చొరబాటుదారు లెవరో ఆయన చెప్పాలి. బాన్స్‌వార ప్రసంగం తర్వాత రెండు రోజులకు రాజస్థాన్ టోంక్‌లో కూడా ఆయన అవే మాటలు చెప్పారు. కాంగ్రెసు మేనిఫెస్టోను ముస్లింలీగ్ మేనిఫెస్టో అన్నారు. అంతేకాదు రామనవమి పండుగ జరుపుకోడానికి, హనుమాన్ చాలిసా స్వేచ్ఛగా చదవగలగడానికి బీజేపీకి ఓటు వేయా లన్నారు. ఇవి మతరాజకీయాలు కావా? మధ్యప్రదేశ్ ఖర్గోన్ ర్యాలీలో మాట్లాడుతూ వోట్ జిహాద్ కావాలా? రామరాజ్యం కావాలా అని ప్రశ్నించారు. ఇది హిందూ ముస్లిం రాజకీయం కాదా?

ముస్లిములను అధిక సంతానం కలిగిన వారని చెప్పడం మోడీ ఎప్పటి నుంచో చేస్తున్నారు. 2002లో గుజరాత్ ముఖ్యమంత్రిగా అప్పటి అల్లర్ల వల్ల పునరావాస శిబిరాల్లో తలదాచుకున్న వారిని కించపరుస్తూ ఈ శిబిరాలు పిల్లలను పుట్టించే కార్ఖానాలు అని నీచంగా మాట్లాడిన చరిత్ర ఉంది. ఈ శిబిరాల్లో మత ఘర్షణల బాధితులైన ముస్లిములే తలదాచుకున్నారన్నది మరిచిపోరాదు. 2019లో దుంకా ర్యాలీలో మాట్లాడుతూ పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న వారిని వారి దుస్తులను బట్టి గుర్తించవచ్చని చెప్పారు. ఇది హిందూ ముస్లిం రాజకీయం కాదా? కాబట్టి తాను హిందు ముస్లిం రాజకీయం చేయడం లేదని మోడీ చెప్పడం అబద్ధం కూడా సిగ్గుతో తలదించుకునే స్థాయి అబద్ధం. ఈ అబద్ధాలను ప్రజానీకం ఇప్పుడు నిలదీసి ప్రశ్నిస్తోంది. ✤

సహజీవన భావనల పావురాయి
గీటురాయి
వారపత్రిక


## ముఖ్య ఆశయాలు

- ☛ సమాజంలో ప్రజాస్వామ్య విలువలు సర్వసామాన్యం కావడానికి, మానవుల మధ్య సోదరభావం పెంపొందడానికి, అంటరానితనం, నిమ్నోన్నతలూ, భేదభావాలు సమసిపోవడానికి, సాంఘిక న్యాయం నెలకొనడానికి ప్రజాచైతన్యాన్ని మేల్కొల్పడం.
- ☛ ముస్లిములు ముస్లిమేతరుల మధ్య సదవగాహన, సామరస్యం ఏర్పరచే వారధిని సృష్టించడం.
- ☛ ఇస్లాం, ముస్లింలు, ఇస్లామీయ ఉద్యమం గురించి ఏర్పడి ఉన్న అపార్థా లను, అపోహలను తొలగించటం.
- ☛ ఇస్లాం యొక్క నిజమైన బోధనల్ని ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా ప్రజలందరికీ తెలియజేయడం.



# అబ్దుల్ రషీద్ సిద్ధిఖీ
## ( -1932)

47




స్వదేశీయుల స్వేచ్ఛా-స్వాతంత్ర్యాల కోసం పోరాడుతున్న స్వాతంత్ర్య సమరయోధుల పట్ల కిరాతకంగా వ్యవహరిస్తున్న ఆంగ్లే యాధికారుల క్రూర చర్యలను సహించ లేక అకృత్యాలకు పాల్పడుతున్న అధికా రిని అంతమొందించిన సామాన్యుడైన అసమాన ధైర్యశాలి అబ్దుల్ రషీద్ సిద్ధిఖీ ప్రస్తుత పాకిస్తాన్‌లోని కరీంపురాలో జన్మించారు. ఆయన తండ్రి మియా గులాం హుస్సేన్ సిద్ధిఖీ. అబ్దుర్ రషీద్ సిద్ధిఖీ మేనమామ మియా బషీరుద్దీన్ సిద్దీఖీ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు. ఆయన కుటుంబీకులు ఆంగ్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటయోధులు కావడంతో 1926లో సర్దార్ భగత్ సింగ్ నేతృత్వంలో ప్రారంభమైన 'నౌ జవాన్ భారత సభ' పట్ల అబ్దుర్ రషీద్ ఆకర్షితు లయ్యారు. ప్రవృత్తి రీత్యా జాతీ యోద్యమకారుడైన అబ్దుల్ రషీద్ సిద్ధిఖీ, వృత్తి రీత్యా లాహోర్ ఆసుపత్రిలో కంపౌండర్. ఆంగ్లే యాధికారుల అకృత్యాల బారినపడిన జాతీయోద్యమకారు లను చికిత్స నిమిత్తం లాహోర్ ఆసుపత్రికి తెచ్చినప్పుడు ఆంగ్లే యుడు డాక్టర్ కోల్డ్‌స్ట్రీమ్ వారిపట్ల చాలా క్రూరంగా వ్యవహ రించటం చూస్తున్న అబ్దుర్ రషీద్ సహించలేకపోయారు. 1930 నాటి శాసనోల్లంఘన ఉద్యమంలో భాగంగా సరిహద్దుగాంధి ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ స్థాపించిన 'ఖుదా-యి-ఖిద్మత్‌గార్' ఆధ్వర్యంలో ప్రజల ప్రజాస్వామిక హక్కులు-మానవహక్కుల పరిరక్షణకు లాహోర్ ప్రజలు ఉద్యమించారు. ఆ సందర్భంగా 1930 ఏప్రిల్ 23న



9440241727

బ్రిటిష్ పాలనను, దోపిడీని ఎదిరించిన భారతీయుల చరిత్రలో ప్రజల సమైక్యతే ప్రత్యేక లక్షణమని నిరూపించడం ధ్యేయంగా భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ముస్లిం అమర వీరుల గురించి చరిత్రకారుడు, బహుగ్రంథకర్త **సయ్యిద్ నశీర్ అహమ్మద్** రూపొందించిన ఆల్బమ్ **'చరితార్థులు' - 2 (తెలుగు)** THE IMMORTALS- 2 (ఇంగ్లీషు) నుండి గీటురాయి పాఠకుల కోసం ప్రత్యేకం

లాహోర్ నగరంలోని ఖిస్సాఖాని బజార్ వద్ద గుమికూడి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రజల మీద ఆంగ్లేయాధికారులు విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ భయానక సంఘటనలో సుమారు నాలుగు వందల మంది తుపాకి కాల్పులకు బలి కాగా, పెద్ద సంఖ్యలో ప్రజలు క్షతగాత్రులయ్యారు. ఆ సంఘటనలో గాయపడిన యోధు లను లాహోర్ ఆసుపత్రికి తరలించారు. ఆ స్వదేశీ పోరాట యోధుల పట్ల, వారికి సేవలు అందించడానికి ఆసుపత్రికి వచ్చిన వారి కుటుంబీకుల పట్ల ఆంగ్లేయుడు డాక్టర్ కోల్డ్‌స్ట్రీమ్ అనుచితంగా ప్రవర్తించాడు. ఆ యోధు లకు చికిత్స కూడా సరిగ్గా చేయక నిర్లక్ష్యం వహించడం స్వయంగా చూసిన అబ్దుర్ రషీద్ హృదయం రగిలిపోయింది. ఆ ఆంగ్లేయుడిని అంతం చేయాలని నిర్ణయించుకున్న ఆయన తగిన ఏర్పాట్లు చేసుకుని అవకాశం కోసం ఎదురు చూడసాగారు. ఒకరోజున ఆసుపత్రికి వచ్చిన రోగుల బంధువుల పట్ల అనుచితంగా వ్యవహరిస్తూ ఆంగ్లేయ వైద్యుడు కోల్ట్‌స్ట్రీమ్ ఆయనకు ఎదురుపడ్డాడు. ఆ అవకాశాన్ని ఉపయోగించుకున్న అబ్దుర్ రషీద్ తన వద్దనున్న పదును తేలిన ఒక ఆయుధాన్ని అకస్మాత్తుగా ఆంగ్లేయుడి గొంతులో బలంగా గుచ్చి అతడ్ని అంతంచేశారు. ఆగ్రహిం చిన ఆంగ్ల ప్రభుత్వం ఆయన మీద హత్యానేరం నమోదు చేసి విచారణను జరిపి అబ్దుల్ రషీద్ సిద్ధిఖీకి 1932లో ఉరిశిక్ష విధించింది. ❑

అధ్యాయం -11

30

# వ్రీడా ధన శ్రేష్ఠుడు

ఎస్.ఎం. మలిక్

మహనీయ ఆయిషా(ర) ఉల్లేఖించారు,

'ఓనాడు ప్రవక్తశ్రీ(స) నా ఇంట నడుం వాల్చి ఉండగా ఆయన మోకాలికి పైన వస్త్రం తొలిగి ఉంది. అప్పుడు మహనీయ అబూ బక్ర్ (ర) ప్రవేశానికి అనుమతి కోరారు. ఆయన అనుమతి ఇచ్చి అలాగే పరుండి మాటలాడారు. ఆ పైన మహనీయ ఉమర్(ర) వచ్చారు, ఆయన అలాగే పరుండే మాట్లాడారు. తరువాత్ మహనీయ ఉస్మాన్(ర) వచ్చారు, ఆయన వెంటనే లేచి కూర్చున్నారు, వస్త్రాలు సరి జేసు కున్నారు. ఆ పైన మాటలాడి వారంతా వెళ్లి పోయారు.

అప్పుడు నేను ప్రవక్తశ్రీని అడిగాను,

"ప్రవక్తా! తమరు అబూ బక్ర్ వచ్చినా ఉమర్ వచ్చినా పరుండే మాటలాడారు, కాని ఉస్మాన్ రాగానే లేచి కూర్చున్నారు, బట్టలు సరిచేసుకున్నారు". దానికి ఆయన,

"దైవ దూతలు సయితమూ బిడియ పడే వ్యక్తి పట్ల నేను బిడియ పడనా?" అన్నారు.'

### తొలి రోజే పరీక్ష

"ఈ కేసులో మీ సలహా ఏమిటీ" అడిగారు మూడవ ఖలీఫా, ఆయన సమక్షంలో ప్రముఖ సహచర మాన్యులు, ముహాజిరు, అన్సారుల దిగ్గజాలు, మరి ముద్దాయి ఉబైదుల్లాహ్(ర) కూడా ఉన్నారు. ఇది ఆయన ఖలీఫాగా బాధ్యతలు స్వీకరిం చిన తొలి రోజు!

మహనీయ అలీ (ర), బరువయిన హృదయంతో "నా అభిప్రాయం ప్రకారం మీరు ఉబైదుల్లాహ్‌కు శిక్ష విధించవలసి ఉంటుంది" అన్నారు. ఇది విన్నంతనే కొందరు అగ్రగణ్యులయిన ముహాజిర్ సహచర మాన్యులు, "అమీరుల్ మూ'మినీన్! ముద్దాయి చేసిన ఈ హత్యకు నేపథ్యంలోని మహనీయ ఉమర్ హత్యను, అది హతుని కుమారుడు, ముద్దాయి ఉబైదుల్లాహ్ గారి ఆంతర్యంలో రేపిన అలజడినీ పరిగణనలోకి తీసుకుని న్యాయవంతమయిన తీర్పునకు చేరవలసి ఉంటుంది" అన్నారు.

ఇంకా ఇలా అన్నారు, "కాస్త మీరే ఆలోచించండి, ఆ మహనీయుని (రెండవ ఖలీఫా మహనీయ ఉమర్) హత్య వల్ల జనంలో ఏర్పడిన ఆందోళన ఎంత తీవ్రమయినదో, ఇక ఆయన స్వంత తనయుడు హృదయ వేదన, గాడి తప్పిన మనసుతో చట్టం తీసుకునే చర్యల కొరకు వేచి

ఉండలేకపోవడం వల్ల నేడు శిక్షకు అర్హుడయి పోవాలా! నిన్న తండ్రి, సముదాయంలోని మహోన్నత నాయకుడు హత్యకు గురయ్యాడు, నేడు అతని కుమారుడు శిక్షను అనుభవించాలా?''

అంతలో మరో కంఠం వినిపించింది, ''అమీరుల్ మూ'మినీన్! నేను మరో విధంగా ఆలోచిస్తున్నాను, ఈ కేసులో మీరు అసలు జోక్యం చేసుకోవలసిన అవసరం ఏమిటీ? ఇది మీ ఖిలాఫత్‌కు మునుపు జరిగిన దుర్ఘటన కదా! మరెవరయినా దీని తీర్పు చేయనివ్వండి.''

ఖలీఫా కొన్ని నిమిషాలు తలవంచి ఆలోచించారు. పిదప తలెత్తి నిలబడ్డారు. ఆయన సందిగ్ధత వీడి తృప్తిగా కనిపించారు. ఆయన ఉబైదుల్లాహ్‌ని సంబోధించి, "రక్త పరిహారం చెల్లించు'' అని ముక్తసరిగా ఆదేశించారు.

అసలు విషయం ఏమిటంటే, హతుల వారసులు ఎవరూ లేరు. ఇస్లామీయ షరీఅత్ ప్రకారం, వారసులు లేని వారికి ఖలీఫా స్వయంగా వలీ (సంరక్షకుడు). ఖలీఫా, షరీఅత్ ఇచ్చిన ఆ అధికారాన్ని పురస్కరించుకుని హతుల పక్షాన రక్త పరిహారాన్ని కోరారు. ఆ కాలంలో ఒక ప్రాణికి రక్త పరిహారం వెయ్యి దీనారులు. రెండు ప్రాణాల పరిహారం చెల్లించే తాహతు ఉబైదుల్లాహ్‌కు లేకపోవడం చేత ఖలీఫా స్వయంగా తానే ఆ రొక్కం చెల్లించి బైతుల్ మాల్‌లో జమ చేయించారు!

అందరూ ఖలీఫా చేసిన వివేచనా పూర్వకమయిన తీర్పును, ఆయన త్యాగశీలతను ఎంతో కొనియాడారు. అలా మూడవ ఖలీఫా మహనీయ ఉస్మాన్(ర) తాను ఖిలాఫత్ చేపట్టిన తొలి రోజే ఉత్తమమయిన తీర్పు చెప్పి భేష్ అనిపించుకున్నారు.

## ఆయన తెగ, కుటుంబం

ఖురైష్‌లోని పెద్ద శాఖ ఉమయ్యాతో సంబంధం ఉండేది మహనీయ ఉస్మాన్ కుటుంబానికి. ఉమయ్యా, ప్రవక్త మహనీయుల(స) తాత గారయిన అబ్దుల్ ముత్తలిబ్‌కు స్వంత బాబాయి కుమారుడు. అలా ఉస్మాన్, ప్రవక్తశ్రీ వంశంలోని వారే. ఆయన తల్లి గారు కూడా అబూ తాలిబ్ స్వంత సోదరి తనయ కావడంచేత ప్రవక్తశ్రీ(స)కి మేనత్త అవుతారు. తొలి నలుగురు ఖలీఫాలలో మహనీయ అలీ(ర) తరువాత వంశం రీత్యా సమీప బంధువు మహనీయ ఉస్మాన్(ర).

## ఆయన ప్రత్యేకతలు

ఆయన ప్రవక్తశ్రీ(స) కన్నా అయిదేళ్ళు చిన్న. పశువుల కాపరిగా కూడా పని చేశారు. పిన్న వయసులోనే చదవడం వ్రాయడం కూడా నేర్పారు తల్లిదండ్రులు. యవ్వనంలో వ్యాపారం చేసి బాగా గడించారు. జనం ఆయన్ని 'మలికు త్తుజ్జార్' (ప్రధాన వ్యాపారి) అని పిలిచేవారు. దైవం ఆయనకు విరివిగా ధనమూ ఖ్యాతీ ప్రసాదించాడు. అయితే ఎన్ని సిరిసంపదలున్నప్పటికీ ఆయన, భావుక హృదయం, దూర దృష్టి, సచేతన అంతరాత్మ గల వ్యక్తి. ఆయనలో గర్వమయినా అహంకారమయినా ఏ కోశానా కానరావు.

ఆయన సహజంగానే సద్గుణ సంపన్నుడు, సచ్ఛరితుడు, సౌశీల్యవంతుడు, సదాచారుడు. ప్రేమ, వాత్సల్యం, విశాల హృదయం, ఆత్మీయుల ఎడల దాతృత్వానికి పెట్టింది పేరు. సారాయి జోలికీ వ్యభిచారం ప్రస్తావనకూ అయినా పోయి ఎరుగడు. నిజానికి ఇటువంటి చెడుగులన్నీ అరబ్బుల్లో సర్వ సామాన్యమే. కాని మహనీయ ఉస్మాన్(ర) ఇటువంటి రుగ్మతలన్నింటికీ బహుదూరంగా ఉండేవారు. ఇది కేవలం దైవ కటాక్షం మాత్రమే. ఆయన పట్ల ఖురైష్ కనబరిచే అభిమానం, జనంలో నానుడిగా అలరారేది.

## సత్య ధర్మ స్వీకారంలో నాల్గవ వ్యక్తి

ఇస్లామ్ ఆవిర్భావం తరువాత ప్రప్రథమంగా ఆ వెలుగు సోకిన వారు బనూ అసద్ తెగలోని మహనీయ ఖదీజా(ర), ప్రవక్తశ్రీ సతీమణి. రెండవ వారు, బనూ తమీమ్ తెగలోని మహనీయ అబూ బక్ర్(ర). మూడవ వారు, బనూ హాషిమ్ తెగలో ఆ వంశంలోని అబ్బాయి మహనీయ అలీ(ర). ఈ ముగ్గురి లో రహస్యంగా ఆ సందేశాన్ని ఇతరులకు అంద జేయగలవారు మహనీయ అబూ బక్ర్ సిద్దీక్. ఆయన మక్కా నగరంలోని శుభాత్మల్ని వెతికినప్పుడు బనూ అబ్దుషమ్స్ లోని యువకుడు సహజంగా గుణశీలుడు మహనీయ ఉస్మాన్(ర) దొరికారు.

మహనీయ ఉస్మాన్(ర) ఇలా సందేశం అందగానే అలా దాన్ని తనదిగా చేసుకున్నారు, వెంటనే ప్రవక్తశ్రీ వద్దకు వచ్చి ఒకే దైవ భావనను మనసారా అంగీకరించి ముస్లిమయ్యారు. ఈయన దైవిక ప్రకాశాన్ని పొందిన నాల్గవ వ్యక్తి!

## ప్రవక్త కూతురుతో పెళ్ళి

దైవ దౌత్యానికి పూర్వం ప్రవక్త మహనీయుల ఇద్దరు కూతుళ్లు, రుకయ్యా, ఉమ్మె కుల్సూమ్‌ల పెళ్ళి, అబ్దుల్ ఉజ్జా (అబూ

లహబ్) కుమారులు, ఉతబా, ఉతైబాలతో జరిగింది. ప్రవక్తగా ప్రభవనం తరువాత అబూ లహబ్, ధర్మం పట్ల తన ద్వేషం కారణంగా ఇద్దరు కుమారుల పైన ఒత్తిడి తెచ్చి ఆ ఇద్దరికీ విడాకులు ఇప్పించాడు. ఆపైన ప్రవక్త(శ్రీ(స) తన కూతురు రుకయ్యాను ముస్లిములలోని సిగ్గు సిరి గల యువకుడు ఉస్మాన్‌కు ఇచ్చి రెండవ పెళ్లి చేశారు. ఆమె అత్తింటి వారు అందరూ ఇస్లామ్ విరోధులు. ముఖ్యంగా ఉస్మాన్ బాబాయి హకమ్ మహా క్రూరుడు. అతను ఎన్నోసార్లు మహనీయ ఉస్మాన్‌ని కట్టి పడేసి హింసించేవాడు. ఆయన అన్నింటినీ భరించేవారు.

దైవదౌత్య 5వ సంవత్సరం ప్రవక్త మహనీయులు ముస్లిములకు హిజ్రత్ చేసే అనుమతి ఇచ్చినప్పుడు మహనీయ ఉస్మాన్(ర) తన సతీమణితో అబీసీనియాకు తొలి గ్రూపులో విరోధుల కనుగప్పి హిజ్రత్ చేశారు. సంపన్నుడయిన ఓ వ్యక్తి, ఎటువంటి నిర్బంధం లేకున్నా జీవితంలోని సకల సౌలభ్యాలకు నోచుకోకపోవడం ఎంత దుర్భరంగా ఉంటుందో ఆలోచించుకోవచ్చు. ఆ స్థితిలో స్వదేశం వదలి వెళ్ళిన తరువాత కొంత కాలం పాటు ఏ ఆచూకీ లేకపోయింది. ప్రవక్తశ్రీ(స) చింతాగ్రస్తులయ్యారు. అయితే కొన్నాళ్ళ తరువాత అటు నుంచి వచ్చిన ఓ కురైషీ స్త్రీ వారిద్దరినీ చూసినట్లు తెలిపినప్పుడు ఆయన, "దైవమే వారిరువురికి తోడయి ఉండాలి"అని ప్రార్థించారు.

దైవదౌత్య 5వ సంవత్సరంలోనే, రమజాన్ నెలలో 'అన్ నజ్మ్' సూరా అవతరించింది. ఇదే మొట్ట మొదటిసారిగా అవతరించిన సజ్దా ఆయత్ గల సూరా. ఈ సూరా ప్రవక్తశ్రీ(స) దైవ గృహం కాబా ప్రాంగణంలో జనసామాన్యం ఎదుట పఠించారు. సూరా ముగియగానే ప్రవక్తశ్రీ సజ్దాలో తల నేలకు ఆనించారు. దైవ వచన ప్రభావం వల్లనేమో ముస్లిములతో పాటు మక్కా బహు దైవారాధకులు సయితమూ సజ్దా చేసి అలాగే కొంత సేపు ఉండిపోయారు. ఈ అసాధారణ సంఘటన వార్త అబీసీనియాకు చేరే వరకు, "మక్కా బహు దైవారాధకులు ముస్లిములయ్యారు" అని మారిపోయింది!

ఇది విన్న ముహాజిరులలో కొందరు మక్కాకు తిరిగి వచ్చేశారు. వారిలో మహనీయ ఉస్మాన్, ఆయన సతీమణి కూడా ఉన్నారు. వచ్చి చూడగా పరిస్థితులు మారలేదని తెలిసింది. వచ్చిన వారు మరలిపోయారు కాని మహనీయ ఉస్మాన్ మక్కాలోనే ఉండిపోయారు. అయితే దైవదౌత్య 13వ సంవత్సరం వరకు పరిస్థితులు మారిపోయాయి. మదీనాలో అనుకూల వాతావరణం నెలకొన్నది. అప్పుడు ప్రవక్తశ్రీ (స) ముస్లిములకు మదీనాకు హిజ్రత్ చేసే ఆనతినిచ్చారు.

మహనీయ ఉస్మాన్ అలా మదీనాకు వెళ్ళే మూడవ గ్రూపులో ఉన్నారు. అందులో ప్రవక్తశ్రీ(స) సతీమణి, ఆయన మేనత్త కూతురు మహనీయ జైనబ్(ర), కూడా ఉన్నారు. అక్కడ మహనీయ హస్సాన్(ర) సోదరుడు మహనీయ ఔస్ బిన్ సాబిత్ (ర)తో ఉస్మాన్ సోదరత్వం నెలకొల్పడం జరిగింది. మహనీయ ఉస్మాన్, ఆయన ఇంటనే నివాసముండే వారు.✤


**చందాదారులకు విజ్ఞప్తి**

చాలామంది పాఠకులు తమ చందా సొమ్మును బ్యాంక్ ఆన్‌లైన్ ద్వారా చెల్లిస్తున్నారు. ఇలా చందా చెల్లించిన వారు తమ పూర్తి అడ్రసు, ఫోన్ నెంబరు లేదా సెల్ నెంబరుతో సహా ఉత్తరం ద్వారా గానీ లేదా ఫోన్ ద్వారా గానీ తెలియజేయాలని మనవి.

**వివరాలకు ఈ నెంబరుకు ఫోన్ చేయండి అబ్దుల్ జలీల్: 9704317015**

ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పంపినవారు ఈ నెంబరుకు **Screen Shot** పంపి **9989903850** ఫోన్ చేయండి.

**Geeturai Weekly**
**Account No:1042789768**
Bank: **Central Bank of India**
Noorkhan Bazar Branch,
**IFSC Code. CBIN0282407**
**Hyderabad- 500 002, Telangana**

Office Address: **Geeturai Weekly**
**Sandesha Bhavanam, Lakkadkot, Chatta Bazar**
**Hyderabad-02. Email:geeturaiweekly@gmail.com**

ముస్లిం మహిళా సాధికారిత:

# అలీఘర్ ముస్లిం యూనివర్శిటీకి మొదటి మహిళా వైస్ ఛాన్సలర్ - నయీమా ఖాతూన్

## (Naima Khatoon becomes First Woman to Head AMU)

- పర్వీన్ సుల్తానా




అలీఘర్ ముస్లిం యూనివర్శిటీకి మొదటి మహిళా వైస్ ఛాన్సలర్‌గా **ప్రొ. నైమా ఖాతూన్** నియమించబడ్డారు. 103 ఏళ్ల చరిత్ర అలీఘర్ ముస్లిం యూనివర్శిటీకి ఒక మహిళ వైస్ ఛాన్సలర్ అవడం ఇదే తొలిసారి.

ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము ప్రొఫెసర్ నైమా ఖాతూన్ గుర్రిజ్ నియామక ఉత్తర్వులపై సంతకం చేశారు.

యూనివర్శిటీ కొత్త వైస్ ఛాన్సలర్‌ను ఎంపిక చేసేందుకు ఏర్పాటు చేసిన ప్యానెల్ ప్రొఫెసర్ నైమా ఖాతూన్ పేరును ఎంపిక చేసింది.

ఇంతకు ముందు ప్రొఫెసర్ నజ్మా అక్తర్ జామియా మిల్లియా ఇస్లామియాలో మొదటి మహిళా వైస్ ఛాన్సలర్ అయ్యారు.

JNUకి కూడా మహిళా VC నేతృత్వం వహిస్తున్నారు.

"ఉమెన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ నైమా ఖాతూన్ ఐదేళ్లపాటు AMU వైస్-ఛాన్సలర్‌గా నియమితులయ్యారు" అని అధికారిక నోటిఫికేషన్ తెలిపింది.

AMU 1920లో స్థాపించబడింది. దీని మొదటి ఛాన్సలర్ లేడీ బేగం సుల్తాన్ జహాన్ కాగా, మొదటి వైస్-ఛాన్సలర్ మహమూదాబాద్‌కు చెందిన రాజా ముహమ్మద్ అలీ ముహమ్మద్ ఖాన్.

నైమా ఖాతూన్ AMU సైకాలజీ, ఎడ్యుకేషనల్ సైన్సెస్ విభాగంలో ప్రొఫెసర్‌గా ఉన్నారు. నైమా ఖాతూన్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్‌గా, సెంటర్ ఫర్ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ కెరీర్ ప్లానింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

ప్రొఫెసర్ నైమా ఖాతూన్ ఒడిశాకు చెందిన వారు. ఆమె 1981లో AMU నుండి బ్యాచిలర్ డిగ్రీని అందుకున్నారు. BA, సైకాలజీ (ఆనర్స్) పరీక్షలో మెరిట్ జాబితాలో మూడవ స్థానంలో నిలిచారు.

ఆమె 1988 నుండి AMUలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బోధిస్తున్నప్పుడు 'ఏ కంపారిటివ్ స్టడీ ఆఫ్ ప్యాటర్న్స్ ఆఫ్ పొలిటికల్ సెగ్రిగేషన్ అండ్ సోషియో-సైకలాజికల్ కోరిలేషన్స్ ఇన్ హిందూ అండ్ ముస్లిం యూత్' అనే అంశంపై పీహెచ్‌డీ చేశారు.

ప్రొఫెసర్ నైమా AMUలోని వివిధ హాళ్లకు ప్రొవోస్ట్ మరియు వార్డెన్ మరియు డిప్యూటీ ప్రొక్టర్‌గా పని చేసిన గణనీయమైన పరిపాలనా అనుభవం ఉంది.

'పే ఈక్విటీ మరియు ఫీజు రేషన లైజేషన్ కమిటీ' వంటి అనేక ముఖ్యమైన కమిటీలలో కూడా సభ్యురాలు.

1999-2000లో నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ రువాండాలో సైకాలజీ అండ్ ఎడ్యుకేషనల్ సైన్సెస్ ఫ్యాకల్టీలో అసోసియేట్ ప్రొఫెసర్ / రీడర్‌గా కూడా ఆమె పని చేశారు.

వైస్ ఛాన్సలర్ పదవికి ఎంపికైన తర్వాత ఆమె మాట్లాడుతూ యూని వర్సిటీలో ఎలాంటి వివక్ష లేదని, మహిళలకు అను కూలంగా సానుకూల చర్యలు తీసుకుంటామన్నారు. ❑



# బడి పంతులు

**- ఎం.ఎ ఆరిఫ్, కొత్తగూడెం**

**"బ్రతకలేక బడిపంతులు"** అని ఎవరన్నారో కానీ కరోనా వైరస్ వల్ల అది నిజమైంది. నిజమే! బడిపంతులు బ్రతకలేడు. కాని బ్రతకడం ఎలానో నేర్పేవాడు బడిపంతులు. బడి పంతులు అంటే పిల్లలకు నాలుగక్షరాలు నేర్పించి ఊళ్ళో వారిచ్చే దానాల మీద బ్రతికేవారని లోకుల భావన. అందరికీ ఎంతో ముఖ్యమైన గురువును బ్రతకరాని బడిపంతులు అనేవారు ఎందుకు?

1980 దశకంలో ఉపాధ్యాయుల ఆర్థిక పరిస్థితి బ్రతకలేక బడి పంతులు లానే ఉండేది. ఆ పరిస్థితుల్లో దసరా మామూలు ప్రవేశించింది. ఉపాధ్యాయులు పిల్లల్ని తీసుకుని ఊరేగింపు చేసేవారు. అలా విద్యార్థుల ద్వారా దసరా పాటలు పాడుతూ వీధుల వెంట తిరిగి ఊళ్లోని వారినుండి దసరా మామూళ్లు తీసుకునేవారు. ఎందుకంటే ఉపాధ్యాయులకు 2, 3 నెలలకు సరిపడా బియ్యం, డబ్బు వస్తుందన్న సంతోషం. అలా వచ్చిన బియ్యం, డబ్బు ఉపాధ్యాయులు సమానంగా పంచుకునేవారు. అందుకే అనేవారు బ్రతకలేనివాడు బడిపంతులు అని.

ఒకప్పుడు ఉపాధ్యాయుల జీతభత్యాలు ఇల్లు గడవడానికి సరిపోయేది కాదు. అప్పట్లో సమావేశాలకు ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులు వచ్చేవారు. తమకు రోజు గడవడం లేదని, ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ కన్నీరు పెట్టుకునేవారు. ఇలాంటి సమయంలో 'బ్రతకలేక బడిపంతులు' అనే సామెత వచ్చింది. కొందరు ఈ మాటను సానుభూతితో అంటే మరికొందరు వెటకారంగా అనేవారు. ఈ పంతులు వ్యవసాయం చేయలేడు, వ్యాపారం చేయలేడు. ఈయన చెప్పే చదువు వల్ల ప్రత్యక్ష ప్రయోజన మంటూ ఏమీ కనబడదు. ఆ రోజుల్లో చదువు చెప్పి డబ్బు తీసుకోవడం తప్పు అనే పాపభీతి ఉండేది. ఆత్మాభిమానంతో కాలం వెళ్ళ తీసేవాడు. ఉన్న కొంచెంలో ఆనందించేవాడు బ్రతకలేని బడి పంతులు.

ఇప్పుడు కూడా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయుల పరిస్థితి ఏమి మెరుగుపడలేదు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు సమానంగా పనిచేస్తున్నా వారికి ఉద్యోగ భద్రత, సరైన జీతాలు లేవు. ఉన్నవాళ్లు బడులు కట్టి మూట కట్టుకుంటున్నారు. మోసేవాళ్ళు వాళ్ళ దయా దాక్షిణ్యాలపై, చాలీచాలని జీతాలకు ఎప్పుడు అనుగ్రహిస్తారో అని బిక్కమొహం వేసుకుని కడుపు మాడ్చుకుంటూ వైట్‌కాలర్ జాబ్ చేసుకుంటున్నారు. బ్రతకలేక బడిపంతులు అని హేళన చేయడం కరెక్ట్ కాదు. వారే లేకపోతే ప్రైవేట్ విద్యారంగమే లేదు. కరోనా వైరస్ సమయంలో వారుపడిన కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఇలాంటి వారికి హేళన కాదు, సహకారం కావాలి. ఉపాధ్యాయ వృత్తి అన్నిటికన్నా గొప్పది, పవిత్రమైనది కూడా. ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి.

అప్పట్లో గురువును బడిపంతులు అనేవారు. అలాంటి గురువు (బడి పంతులు)కు మర్యాద ఎక్కడుంది? ప్రతి గురువుకు 'గురు' స్థానం ఎందుకు ఇవ్వలేకపోతున్నాం. గురువంటే గౌరవం లేకుండా పోతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలకు గురువులను గౌరవించడం ఎందుకు నేర్పరు? గురువంటే చీకటిని పోగొట్టి జ్ఞాన దీపాన్ని వెలిగించేవాడు. మానవ జీవితంలో తల్లిదండ్రుల తర్వాత ప్రధాన పాత్ర పోషించేది గురువు. తల్లిదండ్రులు జన్మనిచ్చి నడక నేర్పితే, గురువులు బంగారు భవిష్యత్తుకు మార్గనిర్దేశకులుగా ఉంటారు. ప్రపంచంలో బ్రతకడానికి కావలసిన వ్యక్తిత్వాన్ని కూడా తీర్చిదిద్దే వాళ్ళే గురువులు. విద్య పెద్ద వ్యాపారంగా మారడంతో కొందరు నేటి గురువులు గౌరవం పొందలేక పోతున్నారు. విద్యా వ్యవస్థ మారినా గురువు ఎప్పుడూ మారలేదు. తాము ఏ రంగంలో ఉన్నా అరకొర, చాలీచాలని జీతభత్యాలు తీసుకొని తమ జీవితాలు వెళ్లదీస్తున్నా తమ శిష్యులను మాత్రం నిర్లక్ష్యం చేయకపోవడం వాళ్ళు విద్యకు ఇచ్చే అపురూప అమూల్యమైన గౌరవం.

గురువుకి ఉన్నతమైన స్థానం ఇవ్వాలి. గురువులను ఎల్ల వేళలా గౌరవించండి. గురువు అనే పదానికి అర్థం చీకటిని పారద్రోలేవాడు అని. ఈ రోజున సమాజంలో గురువు స్థానం ఎక్కడ? గురువుకే తన విలువ తనకు తెలియని నిస్సహాయ స్థితిలో ఉన్నాడు. కావున నేటి విద్యార్థులు ఒక గురువు స్థానాన్ని గౌరవించి మంచి నడవడికలు నేర్చుకుని ఉన్నత స్థితికి చేరడానికి, సోపానాలుగా గురువు తోడ్పాటు తీసుకోవాలని ఆశిద్దాం. ✤



# అల్లాహ్ అస్తిత్వాన్ని చాటిచెప్పే ఆధారాలు

**డాక్టర్ సాజిద్ అబ్బాసి**

**దావత్ ఇలల్లాహ్..** అల్లాహ్ వైపునకు పిలుపునివ్వడం ముస్లిముల సామాజిక కర్తవ్యం. ఈ బృహత్తర బాధ్యతను నెరవేర్చడంలోనే వారి విజయం దాగి ఉంది. దావత్ ఇలల్లాహ్ ముస్లిముల జీవిత లక్ష్యం. ఈ లక్ష్యాన్ని నెరవేర్చకపోతే వారి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుంది. ఈ బాధ్యతను ప్రతీ ముస్లిమ్ విధిగా నిర్వర్తించాల్సి ఉంటుంది. ఈ బాధ్యతలో మొదటిది ఏమిటంటే, ప్రజల ముందు అల్లాహ్ అస్తిత్వాన్ని పరిచయం చేయడం. నేడు సమాజంలో నాస్తికత్వ వాతావరణం ఉన్నందున దేవుని అస్తిత్వాన్ని ప్రశ్నించడం జరుగుతుంది. అందుకే ముందుగా ముస్లిములు దేవుని అస్తిత్వాన్ని నిరూపించే ఈ ఆధారాలను గురించి లోతుగా తెలుసుకోవాలి. ఈ వ్యాసంలో దేవుని ఉనికిని, అస్తిత్వాన్ని చాటే కొన్ని ఉపమానాలు, ఆధారాలను ఇక్కడ వివరిస్తున్నాను.

**ఆధారం 1 -** ఈ ప్రపంచంలో ఏదీ స్వయంగా తనంతట తానుగా ఉనికిలోకి రాలేదు. ఏ వస్తువైనా చేజేతులా సృష్టిస్తేనే అది ఉనికిలోకి వస్తుంది. మనం ఈ అద్భుతమైన విశ్వాన్ని పరిశీలనా దృష్టితో చూస్తే ఇదే విషయం రుజువవుతుంది. ఒక గొప్ప శక్తి ఈ విశ్వాన్ని సృష్టించిందని ఇట్టే తెలిసిపోతుంది. ఈ విశ్వం దానంతట అదే ఉనికిలోకి రాలేదని అర్థమవుతుంది. ఇప్పటివరకు జరిగిన ఆవిష్కరణల ప్రకారం, ఈ విశ్వంలో అత్యంత బుద్ధి జీవి మనిషి అని చెప్పవచ్చు. సృష్టిలోనే అత్యంత తెలివితేటలు గల మనిషిని సృష్టించిన సృష్టికర్త ఇంకెంత వివేకమంతుడో. దేవుడిని నమ్మనివారు తరచూ అడిగే ప్రశ్న ఏమిటంటే దేవుడిని ఎవరు పుట్టిం చారు? ఈ ప్రశ్నకు జవాబివ్వనంతవరకూ విశ్వం ఉనికి నిరూపించబడదు. విశాలమైన, అద్భుతమైన విశ్వం ఉందని మనం మన స్వంత కళ్లతో చూస్తున్నాము అంటే ఈ విశ్వం యొక్క సృష్టికర్త తనంతట తాను సృష్టించబడని వ్యక్తి అయి ఉండాలి. సృష్టికర్తకు మించిన శక్తి ఏదీ ఉండకూడదు. అతని కంటే గొప్పవాడు మరొకడు లేడు, అప్పుడే అంత విశాలమైన, అంతులేని విశ్వం ఉనికిలోకి వస్తుంది. సృష్టికర్త యొక్క సృజనాత్మకతలో మరొకరి ప్రమేయం ఉండి ఉంటే, ఈ విశ్వం యొక్క సృష్టి ఎప్పటికీ సాధ్యం కాదు. ఒకవేళ జరిగినా ఛిన్నాభిన్నమయ్యేది.

**ఆధారం 2 :** సుప్రసిద్ధ తత్వవేత్త ఇమామ్ గజాలీ దేవుని ఉనికిని నిరూపించడానికి రెండు వాదనల్ని లేవనెత్తారు. ఉనికిలోకి వచ్చే ప్రతి దానికీ లక్ష్యం ఉండాలి. ఈ విశ్వం ఆవిర్భావానికి ఉద్దేశ్యం ఉండాలి. శాస్త్రవేత్తల పరిశీలనలో ఈ విశ్వం స్థిరంగా లేదని, నిరంతరం విస్తరిస్తూనే ఉందని రుజువైంది. ఈ విశ్వం విస్తరిస్తున్నట్లు ఖురాన్‌లో కూడా పేర్కొనబడింది. ఇది విస్తరిస్తు న్నదీ అంటే అర్థం, ఇది గతంలో ఏదో ఒక సమయంలో ప్రారంభమైందని అర్థం. సృష్టి ఆవిర్భావం గురించి, శాస్త్ర వేత్తలు అది బిగ్ బ్యాంగ్ అనే పేలుడుతో ప్రారంభమైందని చెబుతారు.

ఈ ప్రారంభ పేలుడు గురించి 1450 సంవత్సరాల క్రితమే ఖుర్‌ఆన్‌లో కూడా ప్రస్తావించబడింది ***(సూరహ్ అల్-అన్బియా 30)***

అన్ని వందల ఏళ్ల క్రితం నుంచి ఈ విశ్వం విస్తరిస్తున్నదని, ఇది ఒక పేలుడుతో ఉనికిలోకి వచ్చిందన్న విషయం ఏ ఒక్కరికీ తెలియదు. విశ్వమంతా ఒక బిందువులో కేంద్రీ కృతమై ఉండేది. ఇన్నిన్ని వైజ్ఞానిక విషయాలు తెలియజేస్తున్న ఖుర్‌ఆన్ రచయిత మాత్రం మానవమాత్రుడు కాలేడు. దాని రచయిత విశ్వం యొక్క సృష్టికర్త మాత్రమే.

**ఆధారం 3 :** ఈ విశ్వం, ఇందులోని జీవరాశులన్నీ సృష్టికర్త యొక్క ఉన్నత లక్షణాల వైపు మార్గనిర్దేశం చేస్తాయి, ఈ సృష్టిలో మనిషి కేవలం ఒక జీవి మాత్రమే కాడు కానీ అతను తనలో తాను నైతిక ఉనికిని కలిగి ఉన్న ఉత్కృష్టమైన బుద్ధిజీవి. ఉదాహరణకు, మనిషి తనలో దయా గుణాన్ని కలిగి ఉంటాడు. అంటే దయాగుణంలో సృష్టికర్తకు అత్యు న్నత స్థానం ఉంది. అత్యంత కరుణామయుడు, కృపా శీలుడు, దయగలవాడు. న్యాయం చేయడం మనిషి లక్షణం. న్యాయాన్ని ఆశించడం మనిషి నైజం. అందుకే మానవులు ప్రపంచంలో న్యాయవ్యవస్థను స్థాపించారు. అంటే న్యాయం చేయడంలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు ఎవరూ సాటిరారు.

మనిషిలో పరిమితమైన సృజనాత్మకత ఉంది. మనిషి యొక్క సృష్టికర్తకు అత్యధిక సృజనాత్మక శక్తి ఉందని ఈ విషయం రుజువు చేస్తుంది. మనిషికి తెలివితేటలు, బుద్ధీ, విచక్షణా జ్ఞానాలున్నాయి. బుద్ధీజ్ఞానాలున్న వారెవరూ ఏ వస్తువునైనా వ్యర్థంగా తయారు చేయరు.

మనుషజాతి అయినా, జంతుజాతి అయినా తమ పిల్లలకు ఆహారాన్ని సమకూరుస్తాయి. సృష్టికర్త కూడా జీవులను సృష్టించడమే కాదు వాటి కోసం జీవనోపాధిని కూడా ఏర్పాటు చేశాడు. ఈ అద్భుతమైన విశ్వాన్ని చూస్తే ఒక సృష్టికర్త ఉన్నాడని తేటతెల్లమవుతుంది. అతను గొప్ప శక్తిని కలిగి ఉన్నాడు, అతను మహా వివేకవంతుడు. అత్యంత దయగల వాడు, న్యాయవంతుడైన ప్రభువు.

**ఆధారం 4 :** సృష్టికర్త అసంఖ్యాక జీవరాశుల అవస రాలన్నింటినీ తీరుస్తాడు, అటువంటి వాడే దేవుడిగా ఆరాధ నకు అర్హుడు. ప్రభువుగా ఉండడమంటే, అతను కోరుకున్నంత కాలం జీవితాన్ని ప్రసాదిస్తాడు. అతను కోరు కున్నంత కాలం వారి జీవిత అవసరాలను తీర్చగలడు. తాను కోరుకున్నప్పుడు మరణాన్ని ఇస్తాడు. ఆయనే ప్రభువు. అలాంటి దేవుడిని అరబిక్ భాషలో అల్లాహ్ అని పిలుస్తారు, అతనికి వేరే భాగ స్వాములెవరూ లేరు.

అల్లాహ్ సృష్టికర్త మాత్రమే కాదు, ఆయన సర్వ జ్ఞాని కూడా. ఈ విశ్వంలో ఆయన దేన్నీ వృథాగా సృష్టించలేదు. ఈ విశ్వ వ్యవస్థ క్రమబద్ధంగా నడుస్తోంది. ఆ దైవం మానవ, పశువుల, వృక్ష కణాలలో రాసిపెట్టిన డేటా ప్రకారం అవి పెరిగి వృద్ధి చెందుతాయి. దానినే డి.ఎన్.ఎ. అంటారు. ఈ డేటా తెలిపేదేమిటంటే జీవులలో డేటాని ఒక గొప్ప ప్రోగ్రామర్ రాశాడు.

కంప్యూటర్ ఇంజనీర్ సాఫ్ట్ వేర్ కోడ్‌ను వ్రాసినట్లుగా జీవులలోని డేటా గొప్ప ప్రోగ్రామర్‌చే వ్రాయబడింది. ఇదే విషయాన్ని ఖుర్‌ఆన్‌లో ఈ విధంగా తెలియజేయబడింది: "భూమిపై సంచరించే ఏ జంతువు నైనా, గాలిలో రెక్కలతో ఎగిరే ఏ పక్షినైనా చూడండి. ఇవన్నీ మీ వంటి జీవరాసులే. వాటి విధివ్రాత ఉన్న గ్రంథంలో మేము ఏ కొరతా చెయ్యలేదు. తరువాత ఇవన్నీ తమ ప్రభువు వద్ద ప్రోగుచెయ్యబడేవే." (దివ్యఖుర్‌ఆన్ 6: 38) అదృష్టమంటే సృష్టికి సంబంధించిన కోడ్. దాని ప్రకారం పలు రకాల పనులు నిర్వహించే కణాలు శరీరంలో తయారవుతుంటాయి అనే విషయం ఈ ఖుర్‌ఆన్ వాక్యాల ద్వారా స్పష్టమవుతుంది.

ఏ సాఫ్ట్ వేర్ అయినా తెలివైన ప్రోగ్రామర్ లేకుండా తయారు చేయడం సాధ్యం కాదు. మనుషులు రోబోలను తయారు చేస్తారు, కానీ రోబోట్‌ను తయారు చేయడం కంటే జీవిని తయారు చేయడం చాలా కష్టం. లక్షలాది జీవుల పుట్టుక సృష్టికర్త యొక్క ఉనికిని, ఆయన వివేకాన్ని సూచిస్తుంది. కోట్లాది మంది జీవరాశుల ఉనికి సృష్టికర్త అస్తిత్వాన్ని రుజువు చేస్తుంది.

**ఆధారం 5 :** అల్లాహ్ అస్తిత్వాన్ని గురించి, అతని ఏకత్వం గురించి ఖుర్‌ఆన్‌లో అనేక రుజువులున్నాయి. ఉదాహరణకు, నీటి పంపిణీ వ్యవస్థ అల్లాహ్ యొక్క అద్భుతమైన జ్ఞానాన్ని సూచిస్తుంది, సముద్రాలలోని ఉప్పు నీరు అది ఆవిరిగా మారి గాలిలో, మేఘాల రూపంలో వేల కిలోమీటర్ల దూరం చేరుకుంటుంది. ఈ మేఘాలు వర్షం రూపంలో కురిసి పొలాలకు, తోటలకు నీరందించి ప్రాణుల అవసరాలను తీరుస్తుంది. ఈ వర్షపు నీరు భూగర్భంలోనూ ఇంకిపోతుంది. అన్ని రుతువుల్లోనూ పుష్కలంగా నీళ్లు అందుతాయి. ఈ అద్భుతమైన వ్యవస్థ తనంతట తానుగా ఎలా ఉనికిలోకి వస్తుంది? ఇది సర్వశక్తివంతుడైన అల్లాహ్ శక్తియుక్తులకు నిదర్శనమే కదా. ఎలాంటి పైప్‌లైన్లు లేకుండానే, భూగోళం మొత్తానికి నీటిని ఎలా సరఫరా చేస్తున్నాడు? సకల జీవరాశుల అవసరాలను ఎలా తీరుస్తున్నాడు?

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ భూమిపై కాంతిని ప్రసరింపజేసి, వేడిమిని కలిగించే విధంగా సూర్య వ్యవస్థను ఏర్పాటు చేశాడు. భూమి తన చుట్టూ తాను తిరగడం వల్ల రాత్రి పగలు ఏర్పడతాయి. నిద్రకు అనుకూలంగా రాత్రిని సృష్టించాడు. రాత్రుళ్లు హాయిగా నిద్ర పోవడం వల్ల తగినంత విశ్రాంతి దొరుకుతుంది. తద్వారా పగటి పూట పనిచేసే శక్తి అతనికి లభిస్తుంది. తేదీలు, నెలలను లెక్కించడానికి చంద్రుడు సహాయపడతాడు. చంద్రుడు, భూగోళం, సూర్యుడు పరిమాణాలలో చాలా తేడా ఉంటుంది, కానీ అవి ఒకదానికొకటి చాలా దూరంలో ఉంచబడ్డాయి, చంద్రగ్రహణం, సూర్యగ్రహణం సందర్భంగా, ఈ మూడింటి పరిమాణం ఒకే విధంగా మారుతుంది. వర్షం కురవగానే సారవంతమైన బీడు భూమి సైతం మొక్కలు మొలకెత్తి పచ్చగా మారిపోతుంది. భూమిలో అలాంటి సామర్థ్యాన్నిచ్చాడు అల్లాహ్. చూడటానికి ఒకే రకంగా కనిపించే నేల, నీళ్ల నుండి వివిధ రంగుల పువ్వులు, విభిన్న రుచుల ఫలాలు ఉత్పత్తి అవుతాయి. అవి వాటంతటఅవే జరిగేది కాదు. మహా గొప్ప వివేకి, సృజనకారుడి సృజనతోనే ఇది సాధ్యమవుతుంది. స్విచ్ ఆన్ చేయడం వల్లనే బల్బు వెలుగుతుందనే విషయాన్ని పసిపిల్లలకూ తెలుసు.

అలాగే, భూమిలో విత్తనం నాటడం ద్వారా ఒక మొక్క మొలకెత్తుతుంది. కంటికి కనిపించని ఈ విశ్వ వ్యవస్థ గురించి తనకు తెలియదని అనుకోవడం అజ్ఞానమే అవుతుంది. దీనికి కారణం దేవుడు తన కంటికి కానరావడం లేదనే సాకుతో దైవాన్ని తిరస్కరిస్తున్నాడు. కానీ దేవుడు ప్రసాదించిన తన శక్తి, ప్రతిభ, జ్ఞానంతో ప్రతిచోటా మనిషి తన విశిష్టతను చాటుకుంటున్నాడు. దేవుడు తనకు లోబర్చిన అసంఖ్యాక అనుగ్రహాలతో దైవాన్ని గుర్తించడానికి తన బుద్ధిజ్ఞానాలను వినియోగించకుండా కళ్లతో చూడనంత వరకూ దైవాన్ని విశ్వసించనని మంకుపట్టుపట్టాడు మనిషి.

ఇలాంటి వారి ఉదాహరణ ఎలాంటిదంటే ఒక ఎత్తైన భవనంలో మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తం చేస్తూ ఫైర్ అలారం మోగింది. ఈ శబ్దానికి ప్రజలంతా ప్రాణాలు కాపాడుకునేందుకు భవనాన్ని ఖాళీ చేసేశారు. ఇలా భవనంలో ఎప్పుడు అగ్నిప్రమాదం జరిగినా అలారం మోగుతుంది. ప్రజలు అప్రమత్తమై బయటికి వెళ్లిపోతారు. ఆ భవనంలోనే ఒక కుక్క మాత్రం అలారం హెచ్చరికను పసిగట్టలేక పోతుంది. తన కళ్లతో ఆ మంటల్ని చూడనంత వరకూ అక్కడి నుంచి వెళ్లేది కాదు. ఎవరైతే తమ బుద్ధిజ్ఞానాలను వినియోగించి దైవాన్ని నమ్మకుండా తమ కళ్లతో చూడాలనే షరతు పెడతారో అలాంటి వారు పశువుల లాంటి వారు. బుద్ధిజ్ఞానాలను వినియోగించని వారి ఆలోచనలు జంతువుల కంటే హీనంగా ఉంటాయి.

**ఆధారం 6 :** ఈ విశ్వానికి ఒక సృష్టికర్త ఉండాలనే విషయాన్ని మనిషి నైజమూ సాక్ష్యమిస్తుంది. ఎవరైనా పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయినప్పుడు దాని నుండి బయటపడటానికి ఎలాంటి మార్గం కనిపించనప్పుడు ఈ సమస్యనుంచి గట్టెక్కించగల వాడొకడున్నాడనే నమ్మకం అతనికి కలుగుతుంది. ఆ శక్తి అల్లాహ్ యే. ఆయనే ఈ విశ్వవ్యవస్థను సృష్టించాడు. ఆయన అన్నింటిపైనా అధికారం కలవాడు. మనిషి స్వభావంలోనే అల్లాహ్ అస్తిత్వానికి చెందిన ఆధారాలున్నాయి. ఆ ఒకే ఒక్క దైవం తనకు సహాయం చేయగలడని నమ్ముతాడు. నిజ దైవాన్ని అర్థించే బదులు తాను సృష్టించుకున్న దేవీదేవతలను ఆశించి వారి సాయాన్ని కోరుతున్నాడు. ❑


దళితుల, మహిళల ఆశల నిధి
అంబుల పొది
సహజీవన భావనల పావురాయి
గీటురాయి
వారపత్రిక

అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్: మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూది        ఖుర్‌ఆన్ అవగాహనం: ఎస్.ఎమ్. మలిక్

89 ఆయత్‌లు

# 43. అజ్ జుఖ్రుఫ్

15 (ఇదంతా తెలిసీ అంగీకరిస్తూ కూడా) వీరు ఆయన దాసులలో కొందరిని ఆయనలోని అంశంగా రూపొందించుకున్నారు,[15] యదార్థం ఏమిటంటే మానవుడు వట్టి ఉపకార తిరస్కారి.

16 – 18 ఏమిటీ, అల్లాహ్ తన సృష్టిలో నుంచి తన కోసమేమో కూతుళ్ళను ఎన్నుకుని మీకేమో కొడుకులను అనుగ్రహించాడా? పరిస్థితి ఏమిటంటే కరుణాకరుడయిన దైవానికి ఏ సంతానాన్నయితే వీరు ఆపాదిస్తున్నారో, అది పుట్టిందన్న శుభవార్త స్వయంగా వీరిలో ఎవరికయినా అందజేస్తే అతని ముఖాన నలుపు అలుముకుంటుంది, అతను దుఃఖభరితుడయి పోతాడు.[16] అల్లాహ్ భాగ్యంలో, ఆభరణాలలో పోషించబడేది, వాదన, చర్చల్లో తన ఉద్దేశ్యాన్ని పూర్తిగా విశదపరచజాలనిదయిన సంతానమే వచ్చిందా?[17]

15. అంశంగా రూపొందించుకోవడం అంటే, అల్లాహ్ దాసుణ్ణి ఎవరినయినా ఆయన కుమారునిగా భావించడం సంతానం తప్పనిసరిగా తండ్రికి సమరాశి, అతని ఉనికిలో ఒక అంశమయి ఉంటుంది. ఒక వ్యక్తిని అల్లాహ్‌కు కుమారునిగా లేదా కుమార్తెగా పరిగణించడమంటే భావం, ఆ వ్యక్తిని అల్లాహ్ ఉనికిలో సహవర్తి నిగా చేయడమన్నమాట. అంతేకాక, సృష్టిలో దేన్నయినా అల్లాహ్‌కు అంశంగా చేసే రూపం మరొకటి ఏమిటంటే, దాన్ని అల్లాహ్‌కే ప్రత్యేకమయిన లక్షణాలు, అధికారాలు కలదిగా పరిగణించడం, ఇదే భావనతో దాన్ని ప్రార్థించడం, వేడుకోవడం, దాని సమక్షంలో ఆరాధనా పద్ధతులాచరించడం, అది ధర్మాధర్మాలుగా నిర్ణయించిన దాన్ని విధిగా అనుసరించవలసిన షరీఅత్ (శాసనాంగం)గా భావిం చడం. ఇటువంటి సందర్భాలలోనూ మనిషి దైవత్వాన్ని, ప్రభు సత్తాను అల్లాహ్, ఆయన దాసుల మధ్య పంచుతున్నాడన్నమాట, వాటి ఒక అంశాన్ని దాసులకు అప్పజెప్పుతున్నాడన్నమాట.

16. ఇక్కడ అరబ్బు బహుదైవారాధకుల అసమంజసతను పూర్తిగా బట్టబయలు చేయడం జరిగింది. వారు, దైవదూతలు అల్లాహ్‌కు కుమార్తెలని చెప్పేవారు. వారి విగ్రహాలను స్త్రీ ఆకారంలో చేసి పెట్టుకున్నారు. ఈ దేవతలనే వారు పూజించేవారు. దీనికి అల్లాహ్ చెప్పేదేమిటంటే, ప్రప్రథమంగా మీరు, భూమీ ఆకాశాలకు సృష్టికర్త అల్లాహ్ మాత్రమేనని, ఈ భూమిని ఆయనే మీ కొరకు ఊయలగా చేసిపెట్టాడని, ఆయనే ఆకాశాన్నుండి వాన కురిపిస్తాడని, ఆయనే మీ సేవల కొరకు ఈ పశువుల్ని పుట్టించాడని తెలిసీ, అంగీకరి స్తూనే మీరు ఆయనతోపాటు ఇతరుల్నీ ఆరాధ్యులుగా చేసుకు న్నారు. నిజానికి మీరెవరినయితే ఆరాధ్యులుగా చేసుకుంటున్నారో వారు దేవుళ్ళు కారు, దాసులే. పైగా ఘోరం ఏమిటంటే, కొందరు దాసుల్ని కేవలం గుణగణాలలోనే కాదు, ఆయన ఉనికిలోనూ ఆయనకు సహవర్తులుగా చేసుకున్నారు, వారు అల్లాహ్‌కు సంతానమని విశ్వాసాన్నీ కల్పించుకున్నారు. అంతేకాదు, స్వయంగా తమకోసం అవమానకరంగా భావించే సంతానాన్నే మీరు అల్లాహ్‌కు ప్రతిపాదించుకున్నారు. ఆడ సంతానం ఇంట పుడితే మీ ముఖాలు మాడిపోతాయి. ఉక్రోషాన్ని బాధను దిగ మ్రింగుతారు, కొన్ని పర్యాయాలయితే ఆ పాపను సజీవంగా పూడ్చిపెడతారు. ఇటువంటి సంతానాన్నయితే మీరు అల్లాహ్ భాగ్యంలో తెచ్చిపెట్టారు. మరి మగ సంతానం, మీ దృష్టిలో గర్వ కారణమయినది. అందువల్ల వారు మీకు ప్రత్యేకించబడ్డారా? ఇంతజేసీ మీ వాదనేమో, మీరు అల్లాహ్‌ను నమ్మే వారన్నది!

17. మరోమాటలో చెప్పాలంటే మృదు, లలిత, కోమల, బలహీన సంతానమయితే అల్లాహ్‌కు పంచి ఇచ్చారు, సవాలు విసురుతు రంగంలో దిగే సంతానమేమో మీరు స్వయంగా ఎగురేసుకు పోయారు.

ఈ ఆయత్ ద్వారా స్త్రీలకు ఆభరణాల అవకాశం ప్రాప్తమవుతుంది. అల్లాహ్ ఇక్కడ ఆభరణాలు స్త్రీల సహజ వస్తువులుగా పరిగణిం చాడు. ఇదే విషయం హదీసుల ద్వారాను రుజువవుతుంది. హజ్రత్ అలీ చెప్పినట్లు ఇమామ్ అహ్మద్, అబూ దావూద్, నసాయి ఉల్లేఖించారు, ప్రవక్త మహనీయులు (సల్లల్లాహు అలైహి వ సల్లమ్) ఒక చేతిలో పట్టు, మరో చేతిలో బంగారం తీసుకుని ఇలా సెలవిచ్చారు, "ఈ రెండు వస్తువులు ఉపయోగించడం నా అనుచర సముదాయంలో పురుషులకు నిషిద్ధం."

(17వ పాదసూచిక మిగతా వచ్చే సంచికలో)

అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడు అల్లాహ్ పేరుతో

# సహీహ్ బుఖారీ (5వ సంపుటం)

ఉర్దూ అనువాదం: అల్లామా వహీదుజ్జమాఁ (ర.అలై)
తెలుగు అనువాదం : ముహమ్మద్ అజీజుర్రహ్మాన్

كِتَابُ فَضَائِلِ أَصْحَابِ النَّبِيِّ ﷺ

3. ప్రవక్త ప్రియ సహచరుల (రజిఅల్లాహు అన్హుమ్) గొప్పదనం

## అజ్ఞాన కాలం గురించి

**466)** హజ్రత్ ఆయిషా(ర.అ) తెలిపారు: ఒక అరబ్బు వ్యక్తికి చెందిన బానిసరాలైన ఒక నల్లని స్త్రీ ఇస్లామ్ స్వీకరించింది. మస్జిద్ ఆవరణలోనే ఆమె పాక ఉండేది. ఆవిడ మా ఇంటికి వచ్చి, మాటామంతీ జరిపేది. మాట్లాడటం అయ్యాక ఆమె ఈ కవిత చెప్పేది (దాని సారాంశం ఇది). "వడ్డాణం (సంఘటన జరిగిన) దినం కూడా మా ప్రభువు అద్భుతాలలోనిదే. ఆయనే తన కృపతో నన్ను అవిశ్వాసుల పురము నుండి విడిపించాడు". ఆమె పలుమార్లు ఈ కవిత వినిపించడంతో హజ్రత్ ఆయిషా(ర.అ), "ఇంతకీ ఆ వడ్డాణం సంగతి ఏమిటి?" అని ఆ స్త్రీని అడిగారు. దానికి సమాధానంగా ఆ స్త్రీ ఇలా వివరించింది: 'నా యజమానుల కుటుంబీకురాలైన ఒక యువతి (కొత్త పెళ్ళికూతురు) ఎర్రని చర్మపు వడ్డాణం నడుముకు కట్టుకుంది. అయితే ఆమె బయటికి వచ్చినప్పుడు యాదృచ్ఛికంగా అది క్రింద పడిపోయింది. ఒక గ్రద్ద దృష్టి దానిపై పడింది. అది మాంసం అనుకుని ఆ గ్రద్ద దానిని తన్నుకుపోయింది. అక్కడి జనులు నాపై దొంగతనపు నింద మోపారు. నన్ను హింసించటం మొదలెట్టారు. కడకు వారు నా మానాన్ని కూడా వెతికారు. వారంతా నన్ను నలువైపుల నుంచీ చుట్టుముట్టి ఉండగానే– నేను ఆపదలో చిక్కుకుని ఉండగానే– ఆ గ్రద్ద వచ్చి, మా తలలపై ఎగరసాగింది. తరువాత అది ఆ వడ్డాణాన్ని క్రింద పడవేసింది. జనులు దానిని ఎత్తుకోగానే, 'దీని కోసమేనా మీరంతా నన్ను నిందించింది? ఇప్పుడయినా తెలిసిందా, నేను నిర్దోషినని' అన్నాను.

**471)** హజ్రత్ అబూ హురైరా (రజి) ఉల్లేఖనం ప్రకారం ప్రవక్త మహనీయులు (సఅసమ్) ఇలా ప్రవచించారు: "కవులు చెప్పే మాటల్లో అన్నిటికన్నా సత్యబద్ధమైనది లబీద్ చెప్పిన ఈ చరణం–

"అల్లాహ్ తప్ప ప్రతిదీ నాశనమయ్యేదే".

ఇక ఉమయ్యా బిన్ అబీ సల్త్ విషయానికి వస్తే అతను ముస్లింగా పరివర్తన చెందడానికి చేరువలో ఉండేవాడు."[1]

**472)** విశ్వాసుల మాత హజ్రత్ ఆయిషా (ర.అ) తెలిపారు : హజ్రత్ అబూ బక్ర్ (రజి) దగ్గర ఒక బానిస ఉండేవాడు. అతను తన రోజువారీ సంపాదనను తెచ్చి అబూబక్ర్‌కి ఇచ్చేవాడు. అబూబక్ర్(రజి) దానిని తన నిత్యావసరాలకై వాడు కునేవారు. ఒకరోజు ఆ బానిస ఏదో తినే వస్తువును తెచ్చాడు. అబూబక్ర్ కూడా దానిని తిన్నారు. అప్పుడా బానిస, 'ఇది ఎటువంటి సంపాదనో మీకు తెలుసా?' అని అన్నాడు. "ఎందుకు? ఎటువంటి సంపాదన?" అని ఆయన రెట్టించారు. దానికి అతను ఇలా విన్నవించుకున్నాడు: 'అజ్ఞాన కాలంలో నేను ఒక వ్యక్తికి జోస్యం చెప్పాను. వాస్తవానికి నాకు జ్యోతిష్యం గురించి ఏమీ తెలీదు. నేనతన్ని మోసగించాను. యాదృచ్ఛికంగా అతను నాకు కని పించి, ఆ జోస్యానికి ప్రతిఫలంగా ఈ వస్తువు ఇచ్చాడు. ఇప్పుడు మీరు తిన్న వస్తువు అదే'. ఈ మాట వినగానే అబూ బక్ర్(రజి) తన నోట్లో చెయ్యివేసి కడుపులోనిదంతా కక్కేశారు.

---

471-1. సహీహ్ ముస్లిమ్‌లో సరీద్‌చే ఇలా ఉల్లేఖించబడింది: "నాకు ఉమయ్యా బిన్ సల్త్ కవితలు వినిపించు" అని దైవ ప్రవక్త(స) కోరినప్పుడు, నేను ఆయన(స)కు దాదాపు వంద చరణాలు వినిపించాను. అవి విని, "అరె, ఇతను తన కవితల ప్రకారం ముస్లిమ్‌గా మారడానికి చాలా దగ్గరయ్యాడు" అని ప్రవక్త(స) చెప్పారు. ఉమయ్యా అజ్ఞాన కాలంలో దైవారాధన చేసేవాడు. పరలోక చింతన కలిగి ఉండేవాడు. మరికొంత మంది ప్రకారం అతను క్రైస్తవ మతం పుచ్చుకున్నాడు.

ఇక లబీద్ గురించి చెప్పాలంటే అతను అజ్ఞాన కాలంలో గొప్ప కవి. ఇస్లామ్ స్వీకరించిన తరువాత కవిత్వం చెప్పటం మానే శాడు. అదేమంటే, ఖుర్‌ఆన్ తర్వాత కూడా కవిత్వమా!? అనేవాడు.




# హజ్ యాత్రలో అసలు లక్ష్యాన్ని మరిచిపోరాదు

- డాక్టర్ ముహమ్మద్ ఖాలిద్ ముబష్షిరుజ్జఫర్, అమీరె హల్ఖా, తెలంగాణ

(హజ్ యాత్రికులను ఉద్దేశించి చేసిన ప్రసంగం నుంచి...)

**దైవం** ఆరాధనల వ్యవస్థను మన సంస్కరణ కోసం ఇచ్చాడు. నమాజు చదవడం వల్ల మనిషి చెడులకు దూరంగా ఉంటాడు. మనిషి దైవ సాన్నిహిత్యాన్ని పొందుతాడు. జకాత్ ఇవ్వడం వల్ల మన సంపద పరిశుభ్రమవుతుంది. ప్రక్షాళన అవుతుంది. ఉపవాసాలు, రోజా వల్ల మన శరీరమే కాదు, మన మనోవాంఛలు కూడా అదుపులో ఉంటాయి. శారీరక, మానసిక శిక్షణ లభిస్తుంది. అయితే ఈ మూడు ఆరాధనల సమగ్ర రూపం హజ్ యాత్ర. హజ్ యాత్రలో మనిషి మూడు విధాలుగా, అంటే నమాజులో మాదిరిగా శారీరకంగాను, జకాత్‌లో మాదిరిగా ఆర్థికంగాను, రోజాలో మాదిరిగా మానసికంగాను చేయవలసిన ఆరాధన. అన్ని విధాల త్యాగాలు చేయవలసిన ఆరాధన. ఆర్థికంగా చూస్తే ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలకు ఇది అనేక సంవత్సరాల పొదుపు చర్యలతో, హజ్ యాత్ర కోసం కూడబెట్టిన సొమ్ముతో, చాలా కాలంగా ప్రణాళికాబద్ధంగా చేసిన ప్రయత్నాలతో హజ్ యాత్ర సాధ్యమవుతుంది. సాధారణంగా మధ్యతరగతి ముస్లిములందరు ఇలాగే చేస్తారు. ఒకటికి రెండు సార్లు హజ్, ఉమ్రా యాత్రలు చేయగలిగిన వారు చాలా తక్కువ మంది మధ్య తరగతిలో ఉంటారు. కష్టపడి సంపాదించిన సొమ్ములో కొంత భాగం హజ్ యాత్ర కోసం దాచుకుని హజ్ యాత్రకు వెళతారు. ఈ క్రమంలో డబ్బు పొదుపు చేయడానికి చాలా త్యాగాలు

చేస్తారు. కాబట్టి ఈ హజ్ యాత్ర లక్ష్యాన్ని అర్థం చేసుకోవడం అవసరం. హజ్ యాత్రలో గడిపే రోజుల గురించి తెలుసుకోవడం చాలా అవసరం. ఆ విధంగా హజ్ యాత్రను ఆధ్యాత్మిక అనుభూతిగా మార్చుకోగలం. నాకు 2017లో హజ్ యాత్ర చేసే అదృష్టం లభించింది. కాబట్టి నేను హజ్ యాత్ర గురించి అనుభవపూర్వకంగా మీకు చెప్పగలను.

హజ్ యాత్రకు బయలుదేరినప్పుడు మనలో ఉండే ఆధ్యాత్మిక సంకల్పం, స్ఫూర్తి, ఆ తర్వాత అక్కడికి చేరుకున్నప్పుడు ఎదురయ్యే సవాళ్ళు వీటన్నింటి గురించి నాకు తెలుసు. ఈ సవాళ్ళు ఎదురైనప్పుడు చాలా సందర్భాల్లో మనం అసలు లక్ష్యాన్ని మరిచి చిన్న చిన్న కంప్లయింటులు, ఫిర్యాదులు చేయడంలో నిమగ్నమైపోతాం. కాబట్టి మనం హజ్ యాత్ర లక్ష్యాన్ని మన గుండెల్లో నింపుకోవడం అవసరం. అల్లాహ్ హజ్ యాత్రను ఎందుకు విధిగావించాడంటే, మనం అల్లాహ్ ప్రసాదించిన అనుగ్రహాలకు కృతజ్ఞతలు చెప్పడానికి. హజ్ యాత్రలో మొత్తం ప్రపంచంలోని ముస్లిములు ఒక్కచోట సమావేశమవుతారు. అందరి నోట అల్లాహ్ ఔన్నత్యాన్ని కొనియాడే తల్బియా ఉంటుంది. లా షరీకలహు... అంటే నీ ఔన్నత్యంలో నీ దైవత్వంలో ఇంకెవ్వరినీ భాగస్వాములు చేసేది లేదని ప్రకటిస్తాం. లబ్బైక్.. అంటే హాజరయ్యాను ప్రభూ అంటూ పలుకుతాము. లక్షలాది మంది దైవదాసులు అక్కడ లబ్బైక్ అల్లాహుమ్మ లబ్బైక్ అని పలుకుతున్న ఆ దృశ్యాన్ని చూసినప్పుడు, ఆ తల్బియా విన్నప్పుడు మన మనసుల్లో ఉన్న ఫిర్యాదులు, సమస్యలు, కంప్లయింటులు, చెడులు, చెడుభావాలు, ఈర్ష్యాసూయలు అన్ని కడిగి వేయ బడినట్లు తొలగిపోతాయి. కంట నీరు పెల్లుబుకుతుంది. గుండెను కడిగేస్తుంది. హజ్ యాత్ర ఒక ఆరాధనగా చాలా ఎక్కువ వ్యవధిలో జరిగే ఆరాధన. అంటే మనం నమాజు చదివితే కొన్ని నిముషాల ఆరాధనా సమయం. మనం జకాత్ ఇస్తుంటే అది కూడా కొన్ని నిముషాల ఆరాధనా సమయమే. మనం రోజా ఉంటే అది కొన్ని గంటల ఆరాధనా సమయం. కాని హజ్ యాత్ర కొన్ని రోజుల ఆరాధనా సమయం ఉన్న ఆరాధనా రూపం. ఇది అల్లాహ్ ఔన్నత్యాన్ని కొనియాడడం, అల్లాహ్ కారుణ్యాలకు కృతజ్ఞతలు తెలుపడం. ఒకే ఒక్క దైవం అల్లాహ్ అన్న ఏకేశ్వరో పాసనను చాటి చెప్పడం. ప్రపంచాన్ని వదిలి భాగస్వాములు ఎవ్వరు లేని ఒకే ఒక్క దైవం సన్నిధిలో హాజరయ్యానని ప్రకటించడం.

మనం ఇక్కడి నుంచి బయలుదేరుతున్నప్పుడు మన ఇంటి సమస్యలు, పిల్లల చదువులు, మనుమలు, అక్కాచెల్లెళ్ళు, అన్నాదమ్ములు వాళ్ళ సమస్యలు, వాళ్ళ వ్యవహారాలు అన్నింటిని ఇక్కడే వదిలి వెళ్ళాలి. అల్లాహ్ మీకు తన సన్నిధిలో హాజరయ్యే అవకాశాన్నిచ్చాడు. కాబట్టి సూటిగా అల్లాహ్‌నే వేడుకోండి. అల్లాహ్ పైనే నమ్మకం పెట్టుకోవాలి. హజ్ యాత్ర సౌభాగ్యం అదృష్టం కొద్ది లభిస్తుంది. ఈ సమయాన్ని పూర్తిగా అల్లాహ్‌కే అంకితం చేయండి. హజ్ యాత్రలో అల్లాహ్ గృహాన్ని సందర్శించడం, అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ (స) నగరానికి వెళ్ళడం ఇంతకన్నా సౌభాగ్యం ఏముంటుంది. కాబాగృహంలో నమాజు చేయడం, ఆ తర్వాత మదీనాలో నమాజు చేయడం అత్యంత పుణ్యప్రదం. కాబట్టి ఈ సమయం పూర్తిగా ఆరాధనలకే అంకితం చేయాలి. ప్రతి క్షణం అల్లాహ్ స్మరణలో గడపాలి.

సాధారణంగా అక్కడికి చేరుకున్న తర్వాత మొదటి ఒకట్రెండు రోజులు బడలిక తీరడానికి చాలా మంది విశ్రాంతి తీసుకుంటారు. నేను హజ్ యాత్ర చేసినప్పుడు నా హొటలు గదికి పక్కన ఉన్న గదిలో ఒక అరవయ్యేళ్ళు దాటిన వృద్ధమహిళ ఉన్నారు. నేను మూడవ రోజున ఆమె కలిసినప్పుడు ఆమెతో మీరు ఉమ్రా చేసారా? అని అడిగాను. ఆమె బదులిస్తూ పన్నెండు సార్లు చేశాను బాబు అన్నారు. ఆమె అరవయ్యేళ్ళు దాటిన వయసులో, శారీరక అలసటను లెక్కచేయక, బహుశా ఆమెకు కొన్ని ఆరోగ్యసమస్యలు కూడా ఉండి ఉండవచ్చు, అయినా ఆమె వాటన్నింటిని పక్కన పెట్టి దైవారాధనలో ఎంతగా నిమగ్నం అయిపోయారో చూసి నేను ఆశ్చర్యపోయాను. కాబా ఆరాధన... ప్రదక్షిణ (తవాఫ్) చాలా ముఖ్యం. కాబా ప్రదక్షిణకు ఒక ఉదాహరణ చెబుతాను. దీపం చుట్టు దీపపు పురుగులు ప్రదక్షిణ చేయడం చూశారా? ఇది అలాంటిదే. ఆ కాంతినిలయం చుట్టు మనం ప్రదక్షిణలు చేయడం మన సాఫల్యానికి చేసే ప్రయత్నం. కాబట్టి ప్రారంభంలోనే, అలసట అంతగా లేనప్పుడే ఎన్ని సార్లు సాధ్యమైతే అన్ని సార్లు కాబా ప్రదక్షిణ చేయండి. హజ్ యాత్ర తర్వాత కూడా ఎన్ని సార్లు వీలయితే అన్ని సార్లు తవాఫ్ చేయండి. అలాగే మదీనాలో ప్రవక్త మస్జిదులో నమాజు చేయడం చాలా పుణ్యప్రదం. అక్కడ ఎన్ని నమాజులు చదవగలిగితే అన్ని చేయండి. సున్నతులు, నఫీల్ నమాజులు ఎన్ని చేయగలిగితే అన్ని చేయండి. అక్కడ ఒక్క నమాజు యాభైవేల నమాజులకు సమానం.

ఇవన్నీ మనం ఎందుకు చేస్తున్నాం. లబ్బైక్, అల్లాహుమ్మ లబ్బైక్, లా షరీక లక లబ్బైక్... అని పలుకుతూ మనం చేసే ఈ హజ్ యాత్ర ఏమిటో అర్థం చేసుకోవాలి. ఓ అల్లాహ్ నేను హాజర య్యాను. అల్లాహ్ నీకు భాగస్వాములు ఎవరూ లేరు. నేను

హాజరయ్యాను. సకల స్తోత్రాలు నీకే.. సమస్త అధికారాలు నీవే. హజ్ యాత్రకు బయలుదేరిన సోదరసోదరీమణులారా దైవభక్తి, దైవభీతి ఇవే మన సాఫల్యానికి దారులు. కాబట్టి మనం తఖ్వా అంటే దైవభక్తి, దైవభీతి వీటిని అర్థం చేసుకోవాలి. లేకపోతే మనం హజ్ యాత్ర స్ఫూర్తిని పొందలేం. తఖ్వాకు సంబంధించి ఒక ఉదాహరణ చెబుతాను. హజ్రత్ ఉమర్ (రజి) కాలంలో ఒక ప్రవక్త సహచరులు మరో సహచరునితో తఖ్వా అంటే ఏమిటని అడిగారు. దానికి ఆయన జవాబిస్తూ మీరు ఒక ఇరుకైన దారిలో నడుస్తుంటే, దారికి రెండువైపులా ముళ్ళ చెట్లు కొమ్మలు చాచి ఉంటే, మీరు వదులైన దుస్తులు ధరించి నడుస్తుంటే ఏం చేస్తారు? మీ దుస్తులను శరీరానికి దగ్గరగా చేసుకుని, ముళ్ళలో ఇరుక్కుని దుస్తులు చిరిగిపోకుండా జాగ్రత్తపడుతూ నడుస్తారు. ప్రపంచంలో ఇలా జీవించడమే తఖ్వా అన్నారు. కాబట్టి హజ్ యాత్రలో మీరు  ఇలాగే జాగ్రత్తగా గడిపితే, ఆగ్రహం, కోపావేశాలు, దుర్భాష, అనవసర ఫిర్యాదులు, అనుచిత పదాలు మీ నోట వెలువడకుండా ఉండాలి. అలా జరిగితే మీరు ప్రపంచంలోని ముళ్ళ నుంచి రక్షణ పొందినట్లే భావించాలి. ఇదే తఖ్వా. మీ మనసులో చెడు ఆలోచనలు రాకూడదు. ఏదన్నా కష్టం కలిగినా ఫిర్యాదు చేయకుండా, అల్లాహ్ పై భారం వేయాలి. ఇలా హజ్ యాత్ర సహనం, ఓరిమితో పూర్తయితే అప్పుడు హజ్ యాత్ర తర్వాత మీరు అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ (స) చెప్పినట్లు అప్పుడే పుట్టిన శిశువుమాదిరిగా స్వచ్ఛంగా మారిపోగలరు.

సోదరులారా, మీరు మీ కాలంలో కొంత సమయాన్ని దైవగృహానికి వెళ్ళి చేసే ఆరాధనలో గడపబోతున్నారు. అక్కడికి వెళ్ళిన తర్వాత కూడా మీరు సగటు మనోవైకల్యాలకు, కోపావేశాలకు గురయితే ఏం లాభం? కాబట్టి ఈ విషయం గుర్తుంచుకోండి.

అక్కడికి వెళ్ళిన తర్వాత మీరు చేయవలసిన పనుల్లో కొన్ని ముఖ్యమైన పనులను మీకు చెబుతాను. ముఖ్యంగా నాలుగు రోజులు కాస్త కష్టంగా ఉండవచ్చు. ఈ రోజుల్లో మీకు లభించిన బస కాస్త దూరంగా ఉండవచ్చు. సయీ చేయడానికి, షైతానుకు కంకరరాళ్ళతో కొట్టే ఆచరణ కోసం మీరు కాలినడకన కాస్తదూరం నడవవలసి రావచ్చు. కొన్ని సార్లు మీరు నిద్రించడానికి కేవలం సమాధి స్థలమంత చోటు మాత్రమే లభించవచ్చు. ఆరడుగుల పొడవు, మూడడుగుల వెడల్పు ఉన్న ప్రదేశం మాత్రమే దొరకవచ్చు. ఇలాంటి సందర్భాల్లో అల్లాహ్ చెప్పిన మాటలు గుర్తుంచుకోవాలి... ''వారు తమకన్నా ఎక్కువ ప్రాధాన్యత ఇతరులకు ఇస్తారు''. ఇది హజ్రత్ తల్హా (రజి) గురించిన సంఘటన. ఆయన ఇంటికి ఒక అతిథి వచ్చినప్పుడు ఆయన ఇంట్లో తినడానికి చాలా తక్కువ ఉంది. తల్హా (రజి) శ్రీమతి పిల్లలకు భోజనం పెట్టకుండానే నిద్రపుచ్చుతారు. రాత్రి భోజనం దీపం లేకుండానే అతిథి ముందు పెడతారు. నిజానికి తల్హా (రజి)  పళ్ళెం ఖాళీగా ఉంటుంది. కేవలం అతిథికి మాత్రమే వడ్డించారు. ఈ సంఘటన తర్వాత అల్లాహ్ తరపు నుంచి ఈ వాక్యం అవతరించింది. ఇది విశ్వాసుల లక్షణం. ఈ లక్షణంతో మన హజ్ యాత్ర చేస్తే ఇన్షా అల్లాహ్ మన హజ్ యాత్ర అత్యున్నత స్థానం పొందుతుంది. మనం మనకన్నా ఇతరులకు ప్రాధాన్యత ఇవ్వాలి. కాబాగృహం పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమైన విషయం. అత్యధిక సంఖ్యలో ప్రజలు అక్కడికి చేరుకున్నప్పుడు పరిశుభ్రత దెబ్బతింటుంది. కాబట్టి యువకులు అక్కడ స్వచ్ఛంద సేవకులుగా మారాలి. హజ్ యాత్ర చేస్తూనే అక్కడ పరిశుభ్రతను కాపాడ్డానికి సేవలందించాలి. వ్యాధిగ్రస్తులకు, ముసలివారికి, మహిళలకు సహాయపడాలి. మీ దగ్గర ఒక ముసలి వ్యక్తి ఉంటే, మీరు పడకపై నిద్రించే బదులు, క్రింద పడుకుని ఆ పడకను ఆ వ్యక్తికి ఇవ్వగలగాలి. నిజానికి సౌదీ ప్రభుత్వం పూర్తి ఏర్పాట్లు అద్భుతమైన స్థాయిలో చేస్తుంది. అయినప్పటికీ కొన్నిసార్లు మనకు తగిన సౌలభ్యం లభించక పోవచ్చు. ఇంటివద్ద ఉన్నట్లు అన్ని సదుపాయాలు లభించవు. ఇక్కడ భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం కావలసిన ఏర్పాట్లు చేస్తున్నారు. అయినప్పటికీ కొన్ని సార్లు సదుపాయాలు అనుకున్నట్లు ఉండకపోవచ్చు. అప్పుడు కూడా సహనం చూపి ఆరాధనల్లోనే గడిపితే మన ఈ హజ్ యాత్ర గొప్ప ఆరాధనగా మారుతుంది.

దివ్య ఖుర్ఆన్‌లోని సూరా బఖరలో హజ్ యాత్రకు ప్రయాణ సామగ్రి వెంటపెట్టుకుని వెళ్ళండి, అయితే అత్యుత్తమమైన ప్రయాణసామగ్రి తఖ్వా అని చెప్పడం జరిగింది. తఖ్వా గురించి ఇంతకు ముందు చెప్పుకున్నాం, జాగ్రత్తగా ఆచితూచి వ్యవహరించడం.  అయితే తఖ్వా విస్తృత భావం కలిగిన పదం. సాధారణంగా తఖ్వా అంటే దైవానికి భయపడడం అని భావిస్తాం. కాని తఖ్వాకు సంబంధించి ఇది పూర్తి భావం కాదు. నిజానికి తఖ్వా పదం తాను అత్యధికంగా ప్రేమించే దైవం కోసం, దైవానికి అయిష్టమైన వాటన్నింటిని త్యజించడం, దైవానికి ఇష్టమైన వాటన్నింటినీ స్వీకరించడం. కాబట్టి దైవానికి భయపడుతూనే కాదు, దైవం పట్ల అపారమైన ప్రేమతో దైవానికి అయిష్టమైన

వాటన్నింటికీ దూరం ఉంటూ ఈ హజ్ యాత్ర పూర్తి చేయాలి. ఆ విధంగా తఖ్వా నిర్వచనాన్ని మనలో ప్రతిబింబించేలా చేయాలి. హజ్ యాత్ర తర్వాత మనిషిలో వచ్చిన మార్పు తర్వాతి జీవితంలో ప్రతిఫలించాలి.

అంటే హజ్ యాత్ర ఒక శిక్షణ వంటిది. హజ్ యాత్రలో లభించిన శిక్షణ తర్వాత కూడా మన గుండెల్లో తఖ్వా లేకపోతే, దైవప్రేమ, దైవభీతి లేకపోతే, అల్లాహ్ ప్రవక్త (స) పట్ల ప్రేమ కేవలం నోటితో పలికే నినాదంగా మారిపోతే అలాంటి హజ్ యాత్ర వల్ల ఎలాంటి ప్రయోజనమూ లేదు. లక్షలాది మంది హజ్ యాత్ర చేస్తారన్నది ఎంత వాస్తవమో, అందులో ఎంతమంది హజ్ యాత్ర స్వీకరించ బడుతుందో చెప్పలేమన్నది కూడా అంతే వాస్తవం. ముఖ్యంగా మహిళలు, జీవితాంతం భర్తకు, పిల్లలకు సేవలు చేశారు. మీరు చేసినంత సేవ ఎవ్వరు చేయలేరు. ఈ హజ్ యాత్రలో మీ సేవా నిరతి అత్యున్నతస్థాయిలో ఉండడం అవసరం. మీరు అత్యంత పవిత్రస్థానానికి వెళుతున్నారు. మీ భర్త, తల్లిదండ్రులు, అత్తమామలు ఎవరైనా గాని వారి విషయంలో మీరు ఎలాంటి సందర్భంలోను దయచేసి చికాకు ప్రదర్శించకండి. మనం స్వచ్ఛందంగా ఈ హజ్ యాత్రకు వెళుతున్నాం. ఒక గొప్ప ఆరాధనకు వెళుతున్నాం. కాబట్టి ఎలాంటి సందర్భంలోను ఎవరిపైనా మీరు చికాకు చూపవద్దు. గుర్తుంచుకోవలసిన ముఖ్య మైన విషయమేమిటంటే, ఈ హజ్ యాత్రలో మన నోట ఎల్లప్పుడు అల్లాహ్ వాక్యాలు, అల్లాహ్‌తో దుఆ, ప్రవక్త ముహమ్మద్ (స) పై దురూద్ ఉండాలి. కాబాగృహం వద్ద దివ్య ఖుర్ఆన్ పారాయణం ఒక గొప్ప ఆధ్యాత్మిక అనుభవం. అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ (స) చెప్పిన ఒక హదీసు ఇక్కడ ప్రస్తావించడం అవసరం. మనిషి మూడు చోట్ల తన మనసును పరిశీలించాలి. ఒకటి ఒంటరిగా ఉన్నప్పుడు, రెండు దివ్యఖుర్ఆన్ పారాయణం చేస్తున్నప్పుడు, మూడు అల్లాహ్‌ను స్మరిస్తున్నప్పుడు అంటే నమాజులో. దివ్య ఖుర్ఆన్ పారాయణంలో మనసు నిమగ్నం కాకపోతే, నమాజులో మనసు నిమగ్నం కాకపోతే, హజ్ యాత్రలో ఉన్నప్పుడు కూడా నమాజులో మనస్సు లగ్నం కాలేకపోతే, ఒంటరిగా ఉన్నప్పుడు మీ నోట అల్లాహ్ స్మరణ లేకపోతే అప్పుడు మనిషి అల్లాహ్‌తో తనకు ఒక మంచి మనసును ప్రసాదించమని దుఆ చేయాలన్నారు ప్రవక్త మహనీయులు. సోదర సోదరీమణు లారా, జిక్ర్ లేదా అల్లాహ్ స్మరణ అనేది మన నోట ఉన్నప్పుడే దాని ప్రభావం మన మనసుపై ఉంటుంది. మీకు గుర్తున్న దుఆలన్నీ పలుకుతూ ఉండండి. మీకు గుర్తున్న జిక్ర్‌లన్నీ చదువుతూ ఉండండి. బిగ్గరగా చదవండి. జిక్ర్ ఎంతగా మనం చేస్తే అంతగా మనకు మనోల్లాసం లభిస్తుంది. దుఆ మన విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. జిక్ర్ మనిషిని దుఆ వైపునకు తీసుకు వస్తుంది. దుఆ ఏదైనా కావచ్చు, అల్లాహ్ నా ఇహపర లోకాల్లో సాఫల్యాన్ని ప్రసాదించమనే దుఆ కావచ్చు. ఆర్థిక ఇబ్బందులను తొలగించమని చేసే దుఆ కావచ్చు. అన్నింటికి మించి సంతానం ధర్మానికి కట్టుబడాలనే దుఆ, స్వయంగా ధర్మబద్ధుడిగా జీవించే సౌభాగ్యం ప్రసాదించాలని దుఆ, ఆరాధనల్లో మనస్సు లగ్నమయ్యేలా చేయాలని దుఆ, ప్రవక్త మహనీయుల ప్రేమ మనసులో పెంపొందాలని దుఆ, దైవప్రసన్నత కోసం దుఆ, ఇలా అన్ని విధాలుగా దుఆ చేయండి. దుఆ మనస్ఫూర్తిగా చేయండి. అల్లాహ్ ప్రసన్నతే మన లక్ష్యం. తన సన్నిధిలో మొరపెట్టుకుంటున్న దాసుడి దుఆ ఆయన తప్పక వింటాడు.

కాబట్టి సోదర సోదరీమణులారా! హజ్ యాత్ర లక్ష్యాన్ని ఎల్లప్పుడు దృష్టిలో ఉంచుకోండి. అల్లాహ్ ఔన్నత్యాన్ని ప్రకటించడానికి, మనసులో తఖ్వా పెంపొందించుకోడానికి, దైవప్రసన్నత పొందడానికి, ఇహపరలోకాల్లో సాఫల్యం సాధించడానికి, అప్పుడే పుట్టిన శిశువుమాదిరి స్వచ్ఛతను పొందడానికి వెళుతున్నారన్నది ఎల్లప్పుడు దృష్టిలో ఉండాలి. అనవసరమైన ఫిర్యాదులు, కంప్లయింటులు, రుసరుసలు, కోపతాపాల్లో సమయాన్ని వృథా చేయకండి. సదుపాయాలు లభించలేదని, ఉక్కపోతగా ఉందని, కరంటు లేదని... ఇలాంటివన్నీ పక్కన పెట్టండి. మీకు సదుపాయాలు కల్పించవలసిన వారు చేయలేకపోతే వారిని క్షమించండి. మీకు లభించిన దానికి కృతజ్ఞతలు తెలుపుతూ వారి కోసం కూడా దుఆ చేయండి. అనేకమంది మీ హజ్ యాత్రకు సదుపాయాలు కల్పించే సేవలు అందిస్తున్నారు. హజ్ కమిటీ ఈ సేవల్లో ఉంది. కాబట్టి ఎల్లప్పుడు హజ్ యాత్ర లక్ష్యమే మీ దృష్టిలో ఉండాలి. గుర్తుంచుకోండి. మన ఖుర్బానీలో అల్లాహ్ వద్దకు ఖుర్బానీ చేసిన పశువు రక్తమాంసాలేవీ చేరవు. కేవలం మన తఖ్వా అంటే దైవభీతి మాత్రమే కాదు, దైవం పట్ల మన ప్రేమ మాత్రమే దైవం చూస్తాడు. మన త్యాగనిరతిని మాత్రమే దైవం చూస్తాడు. కాబట్టి గుర్తుంచుకోండి, పశువును ఖుర్బానీ ఇవ్వడానికి సిద్ధమై, మన మనోవాంఛలు, మన మనోకాంక్షలు, మనోభావాలు, మన భావావేశాల ఖుర్బానీకి సిద్ధం కాకపోవడం ఎంత దురదృష్టం? కాబట్టి మనం ఈ హజ్ యాత్రలో విశ్వప్రభువు ప్రసన్నత పొందడమే లక్ష్యంగా వ్యవహరించాలి.

# ఇస్లామీయ ఉద్యమంలో ప్రేరకానికి గల ప్రాముఖ్యత

ఉర్దూ మూలం : మొహియుద్దీన్ గాజీ

తెలుగు రూపం : ముహమ్మద్ అజీజుర్రహ్మాన్

**[ధార్మిక కార్యకలాపాలకై పురికొల్పే ధార్మిక ప్రేరకం అంతరాళం అగాథాలలో దాగి ఉంటుంది. కాగా; షైతాన్ నిరంతరం మనసును కవ్విస్తూ ఉంటాడు. క్షణంక్షణం సంఘర్షణ కొనసాగుతూ ఉంటుంది. రకరకాల ప్రేరణలు మనోజగతిలో తిష్ఠ వేసేందుకు పొంచి ఉంటాయి. బయట అంతా సజావుగానే ఉన్నప్పటికీ మనోక్షేత్రం ఎక్కడ షైతాన్ దాడికి గురవుతుందో, ధార్మిక ప్రేరకుణ్ణి తొలగించి ఇతరత్రా ప్రేరకాలు మనోజగతిని ఎక్కడ ఆక్రమించుకుంటాయోనన్న భయం నిత్యం వెంటాడుతూ ఉంటుంది. అందుకే ప్రేరణ (లేక ప్రేరకుని) విషయంలో ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండటం అవసరం. దీని ఆవశ్యకత వైపునకు దృష్టిని మరల్చేదే ఈ వ్యాసం]**

**దైవాన్ని** విశ్వసించిన తరువాత ఒక దాసుణ్ణి తీవ్రంగా ఆలోచనలో పడవేసే విషయం దైవప్రసన్నతను బడయటం. దైవప్రసన్నతను చూరగొనడానికి మనిషి చేయవలసిన మొట్టమొదటి పని అతడు తనను తాను దైవానికి నికార్సయిన విధేయుడుగా తీర్చిదిద్దుకోవాలి. దైవాజ్ఞలను బేషరతుగా శిరసావహించాలి. దైవ ప్రసన్నతను చూరగొనే అత్యున్నత శ్రేణి కార్యం మనిషి దైవవాక్కు సమున్నతికై, ఆయన ధర్మానికి ప్రాబల్యం చేకూర్చడానికి తన జీవితాన్ని అంకితం చేయటం. అల్లాహ్ కొరకు జీవించేవారు, అల్లాహ్ కొరకు ప్రాణత్యాగం చేసేవారు అల్లాహ్‌కు సన్నిహితులైన దాసులై ఉంటారు. వారు దైవప్రవక్తలు తెచ్చిన ధర్మాన్ని (జీవన విధానాన్ని) ఖచ్చితంగా అవలంబిస్తారు. దైవప్రవక్తల కార్యాన్ని తమ జీవిత కార్యంగా చేసుకుంటారు. ఈ ధర్మం (విధేయత), ఈ మిషన్ (సందేశ పరిచయ కార్యం)- రెండింటి ద్వారా అల్లాహ్ మెప్పు పొందగోర్తారు. వీరు కేవలం దేవుని ధర్మావలంబీకులైన దాసులు మాత్రమే కారు, దైవానికి తోడ్పడేవారుగా, సహాయకులుగా నిలిచే దాసులు కూడాను.

ఇస్లామీయ ఉద్యమ స్థాపనకు సిసలైన ప్రేరణ దైవప్రసన్నతను చూరగొనటమై ఉండాలి. మరి ఈ ఉద్యమంతో సంబంధం కలిగి ఉన్నవారిలో ఉండాల్సిన చిత్తశుద్ధి ఏమిటంటే వారు దైవ ప్రసన్నతను బడయటానికి ఉద్యమంలో చేరాలి. ఈ సంకల్ప

శుద్ధితో వారు ముందడుగు వేసినప్పుడు దైవ సహాయం, సద్బుద్ధి తప్పక ప్రాప్తిస్తాయి. దైవప్రసన్నతను చూరగొనటాన్నే తమ ప్రేరకంగా చేసుకోవటంలోని అర్థం ఏమిటంటే అడుగడుగునా ఈ ప్రేరణ తమను వెన్నంటి ఉంటుంది. చివరి శ్వాస వరకు ఉంటుంది. ఎందుకంటే ఈ ప్రేరకం తాత్కాలికం కాదు, ఇది శాశ్వత ప్రేరకం.

## గమ్యమే కాదు, ప్రేరకం కూడా సరైనదై ఉండాలి

అల్లామా ఇబ్నె ఖయ్యిమ్ ఫత్వా (ధార్మిక తీర్పు) ఇచ్చేవారికి సంకల్ప శుద్ధికి, ప్రేరకానికి గల ప్రాముఖ్యతను నొక్కి వక్కాణిస్తూ ఇలా అంటారు :

**సంకల్పం ప్రతి ఆచరణకు మూలాధారం, దానికి మూల స్తంభం వంటిది. దాని ఆధారంగానే ఆచరణ ఎటువంటిదో తేటతెల్లమవుతుంది. సంకల్పమే ఆచరణకు ఊపిరి. అదే వెనుక నుండి దానిని ముందుకు నెట్టుతూ ఉండే ప్రేరకం (Pushing Force). సంకల్పమే ముందుండి దానిని తీసుకు పోయే ప్రేరకం (Driving Force). ఆచరణ సంకల్పానికి లోబడి ఉంటుంది. ఆచరణ యొక్క పునాది సంకల్పంపై ఉంటుంది. సంకల్పం నిష్కల్మషంగా ఉంటే ఆచరణ సవ్యంగా ఉంటుంది. సంకల్పంలో గనక దోషం ఉంటే ఆచరణ చెడిపోతుంది. ఇహ పరాలలో దీని ఆధారంగానే వర్గీకరణ వ్యత్యాసం ఏర్పడుతుంది.**

**ఒక వ్యక్తి దైవ సహాయాన్ని ఆయన ప్రసన్నతను ఆశించి ఫత్వా (ధార్మిక తీర్పు) ఇస్తాడు. దైవ సామీప్యాన్ని ఆయన అనుగ్రహాలను ఆశించి మరీ ఫత్వా ఇస్తాడు. రెండవ వ్యక్తి ప్రజా బాహుళ్యంలో పాపులారిటీని, స్వప్రయోజనాలను ఆశించి ఫత్వా ఇస్తాడు. ఇద్దరూ ఇచ్చే ఫత్వా (ధార్మిక తీర్పు) ఒక్కటే. కాని పుణ్యఫలం రీత్యా రెండింటి మధ్యా తూర్పు- పడమరలకు మధ్య ఉన్న దూరం కన్నా ఎక్కువ అంతరం ఉంది.**

**మొదటి వ్యక్తి దైవవాక్కు ఉన్నతికి చేరాలని, ధర్మానికి ప్రాబల్యం లభించాలని, దైవప్రవక్త చెప్పే దానికి ప్రాచుర్యం లభించాలన్న సంకల్పంతో తీర్పు ఇస్తాడు. రెండవ వ్యక్తి ఉద్దేశం తద్భిన్నం. అతడు తన మాటే చెలామణి కావాలని, జనులు తన రెఫరెన్స్ ఇవ్వాలని, సొసైటీలో తన గౌరవం పెరగాలని, తన మాట దైవగ్రంథానికి, ప్రవక్త సంప్రదాయానికి అనుగుణంగా ఉన్నా లేకున్నా ఫరవాలేదు గానీ తన అభిమతమే చెల్లాలని ఆశించి తీర్పు ఇస్తాడు.**

**దైవ సంప్రదాయం ఏమిటంటే- అది ఎన్నడూ మారదు- ఆయన ప్రజల హృదయాలలో సంకల్పశుద్ధి కల దాసుని పట్ల ఆదరాభిమానాలను, ప్రేమను జనింపజేస్తాడు. వారి హృదయాలు ఆ వ్యక్తి పట్ల ఆకర్షితమయ్యేలా చేస్తాడు. అతని ఆంతర్యంలో సంకల్పశుద్ధి, దైవ సాన్నిహిత్యానికి సంబంధించిన ఎటువంటి భావన ఉంటుందో అటువంటి ప్రేమాదరణలనే (ప్రజా బాహుళ్యంలో) నూరిపోస్తాడు. కాగా; ప్రదర్శనాబుద్ధి, అసత్యం వేషధారణలో ఉన్న వ్యక్తికి పరాభవం, వైషమ్యం అనే దుస్తులు తొడిగించబడతాయి. దానికే అతడు పాత్రుడు కూడా. ఒక్క మాటలో చెప్పాలంటే నిస్వార్థ సేవా పరాయణుడు, సంకల్ప శుద్ధి కల వ్యక్తికి ప్రేమాదరణలు ప్రాప్తమవుతాయి. సంకల్పశుద్ధి లేని వ్యక్తి ఖాతాలో అసూయా ద్వేషాలే జమ అవుతాయి. (అలాముల్ మూఖియీన్)**

## మనసుకు ఉపశమనం కాదు ముఖ్యం, దైవ ప్రసన్నత ప్రేరకం కావటమే ప్రధానం

మనసుకు ఉపశమనం కలిగించే కార్యకలాపాలు ఉద్యమంలో చాలా ఉంటాయి. ఈ సందర్భంగా ఆదమరిస్తే ఇక అంతే- మనసుకు ఉపశమనం కలిగించేది హృదయ నందనంపై ఆధిపత్యం వహిస్తుంది. శ్రోతలను ఉర్రూతలూగించే ప్రసంగం, పాఠకులను అమితంగా ప్రభావితం చేసే వ్యాసం, తేనెలొలికే తియ్యని సంభాషణ, తన వారిని, పరులను కూడా వశీకరించుకునే సాక్ష్యాధారాల శక్తి, ఎల్లరి హర్షధ్వానాలు అందుకునేలా చేసే అద్భుతమైన పరిపాలనా దక్షణ, హృదయాలను జయించగల సత్సంబంధాల చాకచక్యం, ఎదుటి వారిని ఒప్పుకోక తప్పని పరిస్థితిని సృష్టించగల తెలివిడి, వ్యక్తులను ఉద్యమానికి చేరువ చేయగల నైపుణ్యం, అహోరాత్రులు ఉద్యమం కొరకు పరిశ్రమించే శక్తిసామర్థ్యాలు, ఇవీ ఇంకా ఇలాంటి ప్రజ్ఞా

దళితుల, మహిళల ఆశల నిధి
అంబుల పొది
సహజీవన భావనల పొదరింట
గీటురాయి
వారపత్రిక

పాటవాలు ఉద్యమానికి అవసరం. ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవటానికి ఈ శక్తి సామర్థ్యాలన్నింటినీ ఉన్నత స్థాయికి చేర్చవలసిన ఆవశ్యకత ఉంది.

ఈ శక్తి సామర్థ్యాలు మనిషి పాపులారిటీని పెంచుతాయి. వీటిమూలంగా అతనికి స్వీకృతి లభిస్తుందన్నమాట నిజమే. కాని కొద్దిపాటి ఏమరుపాటు కారణంగా ఈ పాపులారిటీ (ప్రజాదరణ) ఒక సాధనం అయ్యే బదులు, అదే అసలు లక్ష్యంగా పరిణమి స్తుంది. పాపులారిటీ పెరగాలన్న కాంక్ష షైతాన్ పన్నే ప్రమాదకర మైన పన్నాగం. మహామహులనే వాడు ఈ ఉచ్చులో బిగించాడు. పాపులారిటీని పెంచుకోవాలన్న కోరిక వ్యక్తులను ఆవహించినట్లే ఉద్యమానికి కూడా ఆవహించగలదు. అందుకే ఉద్యమం కొరకు ఉపయోగపడే తెలివితేటల, కార్యకలాపాలన్నింటి ప్రేరకం దైవప్రసన్నతను చూరగొనటమై ఉండాలి. ఒకవేళ ఈ ప్రేరకం మారిపోతే, ఆత్మతృప్తి లేక మనసు ఉపశమనమే ప్రధాన లక్ష్యంగా మారితే అప్పుడేమవుతుంది? శక్తియుక్తులు పరిఢవిల్లుతూ ఉంటాయి, కార్యకలాపాలు ముమ్మరంగా జరుగుతూనే ఉంటాయి. ఉద్యమ యాత్ర కూడా సాగిపోతూ ఉంటుంది. కాని చిత్తశుద్ధి, సంకల్పశుద్ధి లేని కారణంగా దైవ సన్నిధిలో ప్రాప్తమయ్యేదేమీ ఉండదు. అత్యంత నష్టకరమైన వర్తకం అంటే ఇదే. "వారి ఈ బేరం వారికి లాభదాయకమయింది కాదు. వారు ఏమాత్రం సన్మార్గంలో లేరు." (అల్ బఖరహ్ : 16)

## అలుపెరుగనిదీ ప్రేరకం

దైవాన్ని సంతోషపరచాలన్న ఆలోచన ఒక వ్యక్తి మదిలో గట్టిగా నాటుకున్నప్పుడు, అతడు ఎల్లవేళలా అదే భావనతో ఉవ్విళ్ళూ రుతూ ఉంటాడు. నాయకుని భావోద్వేగంతో కూడిన ప్రసంగం విని చురుకుగా పని చేయటం, కొన్నాళ్ళ తర్వాత ప్రసంగ ప్రభావం తగ్గగానే చతికిలపడటం అతని విధానమై ఉండదు. అతని ఉత్సాహం నిరంతరం ఉరకలు వేస్తూనే ఉంటుంది. ఒక ప్రత్యేక కార్యక్రమం వరకే అది పరిమితం కాదు. నాయకత్వం పట్ల ఏదేని అపోహ అతని ఉత్సాహాన్ని నీరుగార్చదు. తోటి కార్యకర్తల్లో తిష్ఠ వేసిన జడత్వం, నిర్లిప్తత అతన్ని ప్రభావితం చేయదు. వాతావరణంలో వచ్చే పరివర్తన, సీజన్లలో వచ్చే మార్పు అతని ఆత్మ విశ్వాసంలో మార్పు రానివ్వదు.

అందరూ తన వెంట, తనతో కలసి వచ్చినప్పుడు అతని సంతోషం రెట్టింపవుతుంది. కాని ఎవరూ తన వెంట రానప్పుడు కూడా అతను ఒంటరిగానే గమ్యం వైపునకు సాగిపోతుంటాడు. ఏ ప్రలోభం గానీ, మరే భయాందోళన గానీ అతన్ని దారిలో పెడదారి తీయనివ్వదు. దైవప్రసన్నతను చూరగొనటమే ప్రేరకం అయి ఉన్నప్పుడు ప్రయాణం నిరాఘాటంగా సాగిపోతుంది.

## ఈ ప్రేరకం నిరాశను జయిస్తుంది

ధర్మ సంస్థాపనా గమ్యం వైపునకు సాగిపోయేవారి జీవితంలో నిరాశ పదేపదే జొరబడేందుకు యత్నిస్తూ ఉంటుంది. జీవిత మంతటినీ ఈ మార్గంలో ధారబోసిన తరువాత కూడా గమ్యం దరిదాపుల్లో కనిపించడంలేదే! జీవితమనే సూరీడు అస్తమిస్తున్నా తన స్వప్నాన్ని సాకారం చేసుకోలేకపోయానే అన్న బాధ కృంగదీస్తుంది. అయితే ఈ నిరాశా నిస్పృహల నుండి వెలికితీసే ఒకే ఒక్క వస్తువు, మన ప్రయత్నాల అసలు సిసలు లక్ష్యం దైవ ప్రసన్నతను బడయటమనే ప్రేరకమే. ప్రయత్నించటం, సాధన చేయటం వరకే మన బాధ్యత. మనం మన చివరి శ్వాస వరకు మన ప్రయత్నాల ద్వారా దైవాన్ని ప్రసన్నుణ్ణి చేసేందుకు యత్నించాలి. దైవప్రసన్నతను చూరగొనటమే మన నిజ ధ్యేయం అన్న భావన ఫలితాలకు సంబంధించి నిరాశకు లోను కానివ్వదు.

ఈ ప్రేరణ తొందరపాటు నుండి, అనాలోచిత చర్యల నుండి కూడా కాపాడుతుంది. ధర్మ సంస్థాపనా గమ్యానికి తాను తన జీవిత కాలంలో చేరినా చేరుకోకపోయినా, గమ్యం వైపునకు పడే తన ప్రతి అడుగు తనను దైవప్రసన్నతకు చేరువ చేస్తుందన్న ఆత్మ విశ్వాసం అతనిలో తొణకిసలాడుతుంది. ఈ మార్గంలో ఎన్ని అడుగులు పడితే అంతే ఎక్కువ సంతోషం అతనికి కలుగు తుంది.

ఇన్నేండ్లు గడిచిపోయినా ఉద్యమ గమ్యానికి ఎందుకు చేరుకోలేక పోయాము? అన్న ప్రశ్న అతన్ని వ్యాకుల పరచదు. ఇన్నేండ్లలో తాను ఏం చేయగలిగానన్న ప్రశ్నే అతనిని చింతాగ్రస్తుణ్ణి చేస్తూ ఉంటుంది.

గమ్యం కనుచూపు మేరలో ఎక్కడా కానరావటం లేదన్న నిరాశ ఒక్కోసారి తొందరపాటు చర్యకు, షార్ట్ కట్ మార్గాన్ని అన్వేషించేం దుకు పురికొల్పుతుంది. ఒక్కోసారి అలసిసొలసి కూలబడేలా చేస్తుంది. కాగా; దైవప్రసన్నతను చూరగొనాలన్న ప్రేరకం ఈ రెండు అతివాదాల నుండి మనిషిని సురక్షితంగా ఉంచుతుంది.

**(ఇంకా వుంది)**

# అక్రమ సంపాదన - ఇహపర లోకాల వినాశనం

**- ముహమ్మద్ వహీదుద్దీన్**

**మానవుడు** జీవించడానికి, జీవితావసరాలను తీర్చుకోవడానికి ధన సముపార్జనకై కృషి చేస్తాడు. తన అవసరాలను తీర్చుకోవడంతోపాటు కుటుంబాన్ని పోషించాల్సిన బాధ్యత కూడా మనిషిపై మోపబడింది. ధన సముపార్జన సక్రమమైన పద్ధతిలో జరగాలి. అంతేగాని ఇతరులను మోసం చేసి, ఆస్తులను కబ్జా చేసి, దోపిడీలకు పాల్పడి సంపాదిస్తే అది చివరకు తప్పక వినాశనానికి దారి తీస్తుంది. కాని నేటి కాలంలో సంపద అక్రమమైనదా, సక్రమమైనదా అనే ఆలోచనే కరువైపోయింది. ఇటువంటి కాలం గురించి మహాప్రవక్త ముహమ్మద్(స) ఇలా తెలిపారు:

"ప్రజలు ఒక కాలాన్ని ఎదుర్కోబోతున్నారు. ఆ కాలంలో మనిషి తాను ఆర్జించే సంపద (హలాల్) ధర్మసమ్మతమైనదా లేక (హరామ్) అధర్మమయినదా? అనే విషయాన్ని పట్టించుకోడు". (బుఖారీ)

ఒక వ్యక్తి తన అవసరానికన్నా ఎక్కువ సంపాదిస్తే దానిని దైవమార్గంలో ఖర్చుచేసి సమాజ శ్రేయస్సు కొరకు ఉపయోగపడాలని కూడా అంతిమ దివ్య ఖుర్‌ఆన్ ఆదేశిస్తుంది:

"మేము అల్లాహ్ మార్గంలో ఏమి ఖర్చుపెట్టాలి?" అని వారు అడుగుతారు. "మీ నిత్యావసరాలకు పోగా మిగిలినది" అని నీవు వారికి చెప్పు. (అల్ బఖర : 219)

అంటే మొదట మీ సొమ్ముతో మీ అవసరాలను తీర్చుకోండి. తరువాత మిగిలిన దానిని అల్లాహ్ మార్గంలో వ్యయపరచండి. ఇది స్వచ్ఛంద వ్యయం. దానిని దాసుడు తన దైవమార్గంలో సంతోషంతో చేస్తాడు.

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చారు : "మేము ఏమి ఖర్చు చేయాలి" అని ప్రజలు అడుగుతారు. 'మీరు ఏమి ఖర్చుచేసినా దానిని మీ తల్లిదండ్రుల కొరకూ, బంధువుల కొరకూ, అనాథలు, నిరుపేదలు, బాటసారుల కొరకు ఖర్చు చేయండి. మీరు ఏ మేలు చేసినా, దాన్ని అల్లాహ్ తెలుసుకుంటాడు" అని వారికి చెప్పండి.
(అల్ బఖర : 215)

అంతేకాక అక్రమమైన, అధర్మ సంపాదనను త్యజించాలని ఆదేశించడంతోపాటు ఆ అక్రమ ధనం నుండి దైవమార్గంలో కాని, ప్రజా శ్రేయస్సు కొరకుగానీ ఖర్చు చేసినా సరే దాన్ని స్వీకరించడం జరగదని, అంతేకాక అలాంటి వ్యక్తి ఇహ పరలోకాలలో నష్టానికి, వినాశనానికి గురవుతాడని హెచ్చరించడం జరిగింది.

దివ్య ఖుర్‌ఆన్‌లో ఇలా తెలుపడం జరిగింది : "మీలో మీరు ఒకరి ఆస్తిని మరొకరు అన్యాయంగా కబళించకండి. బుద్ధిపూర్వకంగా, అక్రమమైన రీతిలో ఇతరుల ఆస్తిలో కొంత భాగం కాజేసే అవకాశం లభిస్తుందేమో అనే దురుద్దేశ్యంతో దానిని న్యాయ నిర్ణేతల వద్దకు తీసుకుని పోకండి." (అల్‌బకర :188)

"విశ్వసించిన ప్రజలారా! ఇబ్బడిముబ్బడిగా పెరిగే ఈ వడ్డీని తినటం మానండి. అల్లాహ్‌కు భయపడండి. మీరు సాఫల్యం పొందే అవకాశం ఉంది." (ఆలి ఇమ్రాన్ : 130)

మహాప్రవక్త ముహమ్మద్(స) ఇలా తెలిపారు : "దేవుని దాసుడు ఒకడు అధర్మ సంపాదన ఆర్జించి అందులోనుంచి దైవ మార్గాన సదకా (దానం) చేస్తే ఆ దానాన్ని దైవసమక్షంలో స్వీకరించడం జరగదు. అతడు ఆ సంపదను (తన కోసం, తన ఇంటి వారి కోసం) ఖర్చు చేస్తే అందులో శుభాన్నీ, తృప్తినీ పొందలేడు. దాన్ని వదిలి అతడు మరణిస్తే అది అతని నరక మార్గాన్ని సుగమం చేస్తుందే తప్ప మరోలా ఉపయోగపడదు. అల్లాహ్ చెడును మరో చెడు ద్వారా చెరిపి వేయడు. దుష్కార్యాన్ని సత్కార్యంతోనే చెరిపి వేస్తాడు. దుష్టత్వం మరో దౌష్ట్యాన్ని రూపుమాపలేదు. (మిష్కాత్)

అంతేకాదు... ధనాన్ని కూడబెట్టి దాన్ని అక్రమంగా పోగుచేసే వ్యక్తి సర్వ నాశనమవుతాడని దివ్యఖుర్‌ఆన్ తెలిపింది.

"ధనాన్ని కూడబెట్టి దానిని మాటిమాటికి లెక్కబెట్టి ఉంచేవాడు అయిన ప్రతి వ్యక్తీ సర్వనాశనమవుతాడు. అతడు తన ధనం తన వద్ద కలకాలం ఉంటుందని అనుకుంటున్నాడు. అలా ఎన్నటికీ జరగదు. అతడు నుజ్జు నుజ్జు చేసే స్థలంలో (అంటే నరకాగ్నిలో) విసరి వేయబడతాడు. (ఖుర్‌ఆన్ 104: 2-4)


వీటన్నిటి ద్వారా అవగతమయ్యే విషయమేమిటంటే దైవ ప్రసాదితమైన సంపదను సక్రమ మార్గంలోనే అర్జించాలి. దానిని దైవమార్గంలో వీలైనంత ఎక్కువగా ఖర్చు కూడా చేయాలి.

సరైన మార్గంలో సంపాదించి ఖర్చుపెట్టే సంపద ప్రపంచ పరలోకంలో అత్యుత్తమ ప్రతిఫలాలను అందిస్తుంది. అక్రమమైన, అధర్మ పద్ధతుల్లో సంపాదించి, అక్రమంగా పోగు పెట్టబడే సంపద ప్రపంచంలోనూ పరలోకంలోనూ తప్పక వినాశనానికి దారి తీస్తుంది.

దైవం మనందరికీ సక్రమంగా సంపాదించి దానిని సక్రమంగా ఖర్చు చేసే భాగ్యాన్ని కలుగజేయుగాక!

# అధికారం ఒక అమానత్ (ట్రస్ట్)

- షేఖ్ అబ్దుల్ బాసిత్, కొత్తగూడెం



**ఏరా అబ్బాయ్!** ఏం చేస్తున్నావు?

నిన్న జరిగిన ఎన్నికల విశ్లేషణ చూస్తున్న బాబాయ్.

ఏమంటున్నారు ప్రజలు. ఈసారి ఎవరు గెలుస్తారట?

ఎవరు గెలిచినా మనలాంటి వాళ్ళకు వచ్చేది ఏముంది బాబాయ్.

నిజమే రామయ్య మామ, ఎవరు గెలిచినా ప్రజల అవసరాలు తీర్చే బదులు వాళ్ళ ఆస్తులు- అంతస్తులు పెంచుకోవడానికి ప్రయత్నం చేయటం తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదు.

అందుకే కదా గెలవడం కోసం ఎన్ని వెధవ వేషాలు వేస్తున్నారో. డబ్బును నీళ్ళలా విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారు.

ఎవరు ఎన్ని వేషాలు వేసినా చివరికి ఎవరు గెలువాలో వారే గెలుస్తారు.

అవును బాబాయ్, ఖురాన్‌లో ఈ విషయాన్ని 1450 సంవత్సరాల పూర్వమే చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.

ఏమని చెప్పబడింది రా?

"ఓ అల్లాహ్! విశ్వసామ్రాజ్యాధిపత్యానికి ప్రభూ! నీవు కోరినవారికి ప్రభుత్వాధికారాన్ని ప్రసాదిస్తావు. నీవు కోరిన వారి నుండి దాన్ని లాక్కుంటావు. నీవు కోరిన వారికి గౌరవాన్ని ప్రసాదిస్తావు. నీవు కోరిన వారిని పరాభవం పాలు చేస్తావు. శుభాలు నీ అధీనంలో ఉన్నాయి. నిస్సందేహంగా నీకు అన్నింటిపైనా అధికారం ఉంది. (3:26)

నిజమే రా అబ్బాయ్. ఇక్కడ ప్రతి ఒక్కడు గెలుపు కోసం శతవిధాలా ప్రయత్నిస్తాడు. కొందరైతే నాకు తిరుగే లేదు విజయం నాదే అని విర్రవీగుతారు. కాని ఫలితం మరోలా ఉంటుంది.

అంతేకాదు బాబాయ్. గెలిచిన ఆనందం ఎంతోకాలం ఉంటుందో కూడా తెలియదు. గెలిచి ప్రమాణ స్వీకారం కోసం వెళుతూ కొందరు, ప్రమాణ స్వీకారం చేస్తూ కొందరు, చేసాకా ఇంకొందరు వారికి తెలియకుండానే ఈ లోకాన్ని విడిచి వెళ్ళిపోవడం మనం చూస్తునే ఉన్నాం.

మరికొందరు సంవత్సరాల తరబడి అధికారం అనుభవించి చివరి రోజుల్లో అవినీతి అక్రమాలకు పాల్పడి అవమానపాలు కావడం లేదా ఆత్మహత్య చేసుకోవడం లేదా జైలు పాలు కావడం మనం చూస్తునే ఉన్నాం.

వీళ్ళ పిచ్చి కాకపోతే పోయేటప్పుడు ఏమైనా తీసుకుని పోయేది ఉందా?

నిజమే రామయ్య మామ. ఈ జీవితమే శాశ్వతం కాదు అని తెలిసి కూడా క్షణభంగురమైన అధికారం కోసం అడ్డదారులు తొక్కడం చూస్తుంటే బాధ కలుగుతుంది.

అధికారం ఒక అమానత్ అంటే అప్పగింత. ఇక్కడ ఇవ్వబడినది అంతా కేవలం పరీక్షించేందుకే అని తెలుసుకున్నవారు, దైవానికి భయపడుతూ పాలించిన రాజులు చరిత్రలో శాశ్వత కీర్తిని మూట కట్టుకున్నారు.

అధికారం శాశ్వతం అనుకుంటూ అన్యాయాలకు అక్రమాలకు పాల్పడిన వారు, భోగ విలాసాలకు పాలుపడిన వారు నేటికీ ఛీదరించుకోబడుతున్నారు. బడుతునే ఉంటారు.

దైవానికి భయపడకుండా నేడు ప్రజా హితం మర్చిపోయి ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్న వారు ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్ గారి ఈ సంఘటన తెలుసుకోవాలి.

“ఏ సంఘటన బాబాయ్?”

ఇస్లామీయ సామ్రాజ్య చక్రవర్తి ఉమర్ బిన్ అబ్దుల్ అజీజ్, ఒక రోజు సాయంత్రం తన సామ్రాజ్యంలోని లెక్క పత్రం చూస్తున్నారు.

అంతలో తన స్నేహితుడు ఒకడు వచ్చి అయ్యా! మీతో కాస్త మాట్లాడాలి అన్నాడు.

రాజ్యానికి సంబంధించిన విషయమా లేక మీ సొంత విషయమా?

నా సొంత విషయమే.

అంతదాకా వెలుగుతున్న దీపాన్ని ఆర్పివేసి ఇక చెప్పు అన్నాడు చక్రవర్తి.

“అదేమిటి, దీపం ఆర్పివేశారు ?”

“ఈ దీపంలోని తైలం రాజ్యంలోని ప్రజల సొమ్ముది. దీనిని ఇతర అవసరాల కోసం వినియోగించడం పాపం. రేపు పరలోకంలో జవాబు చెప్పుకోవలసి ఉంటుంది. అందుకే ఆర్పివేశాను” అని సమాధానం ఇచ్చాడు చక్రవర్తి.

నేటి పాలకులు ప్రజల సొమ్ముతో చారానా పని చేసి బారానా ప్రకటనల కోసం ఖర్చు చేస్తున్నారు.

ఇంకా ఆ పనుల్లో కమీషన్లు కూడా.

అవును బాబాయ్! ఏ క్షణాన ముగిసిపోతుందో తెలియని ఈ జీవిత మర్మం మరచిన పాలకులు క్షణభంగుర ప్రాపంచిక మాయలో పడి, వదిలి వెళ్లే ప్రాపంచిక జీవిత సామాగ్రి వెనుక పరుగులు తీస్తున్నారు. తమ బాధ్యత మరచి పోతున్నారు.

అవును రా అబ్బాయ్! నిన్న మౌలానా గారు మసీదులో ప్రసంగం చేస్తూ, ఏ పాలకుడయితే ప్రజల బాగోగులను దృష్టిలో ఉంచు కోకుండా, వారిని ప్రేమించేవాడు కాలేడో అలాంటి పాలకుడు స్వర్గ పరిమళాన్ని ఆఘ్రాణించజాలడు. బాగోగులు అంటే వారి ధనమాన ప్రాణాలను సంరక్షించడం, సత్కార్యాలను ప్రోత్సహించ డం, దేశాన్ని సుసంపన్నమొనరించడం, శాంతిభద్రత లను కాపాడి వారిని సుఖంగా ఉంచడం, అశ్లీలం, వ్యభిచారం, అత్యాచారం, అజ్ఞానం, అధర్మం, పేదరికాలను నిర్మూలించడానికి తన శక్తినంతా వినియోగించడో వారు శాశ్వత పరలోక జీవితంలో నరకాగ్ని శిక్ష అనుభవించ వలసి ఉంటుంది అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు అని చెప్పారు.

దైవం ఈ పాలకులకు జీవిత మర్మాన్ని తెలుసుకుని ప్రజా సేవ చేసి మరణానంతరం నరకం శిక్ష నుండి కాపాడుకునే సద్బుద్ధి ప్రసాదించు గాక.

ఆమీన్ (తథాస్తు).

వెళ్ళి వస్తాను రా. అబ్బాయ్.

అలాగే బాబాయ్.

నేను కూడా వెళ్తా రా అబ్బాయ్.

అలాగే మామ.

## రాజస్థాన్‌లో కల్నల్‌గా తొలి ముస్లిమ్ మహిళ

రాజస్థాన్‌లోని ఝుంఝునూ జిల్లాలో కేవలం పురుషులే కాదు స్త్రీలు కూడా సైన్యంలో అధికారులుగా సేవలందిస్తున్నారు. ఇటీవల నవాన్ గ్రామానికి చెందిన ఇష్రత్ అనే ముస్లిమ్ మహిళ సైన్యంలో కల్నల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇష్రత్ చెల్లి షబ్నమ్ మాట్లాడుతూ, తన అక్క రాష్ట్రంలోనే కల్నల్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి ముస్లిమ్ మహిళ అవడం తనకు చాలా ఆనందంగా ఉంది. తన అక్క ఎప్పుడు ఊరికి వచ్చినా యువతులను సైన్యంలో చేరమని ప్రోత్సహిస్తుందని తెలిపింది. ఇష్రత్ సోదరుడు సాఖిబ్ హుసైన్ కూడా సైన్యంలో బ్రిగేడియర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇష్రత్ తండ్రి జకీ అహ్మద్ కూడా సైన్యంలో సేవలందిస్తూ లెఫ్టినెంట్ కల్నల్‌గా రిటైర్ అయ్యారు. ఇష్రత్ తాతయ్య కూడా సైన్యంలో కెప్టెన్‌గా సేవలందించారు.




**రమజాన్** ఉపవాసానికి ప్రసిద్ధి మాత్రమే కాదు ఖుర్‌ఆన్ ద్వారా అల్లాహ్ అందించిన సందేశానికి కూడా ప్రసిద్ధి. మనం ఈద్-ఉల్-ఫిత్ర్ జరుపుకున్నాం. ఇప్పుడు ఖుర్‌ఆన్ సమస్త మానవాళికి ఏం చెప్తున్నదో విశ్లేషిద్దాం.

ఊహలు, మూఢనమ్మకాల ఆధారంగా కాకుండా నిజాన్ని ప్రత్యక్షంగా కళ్లతో, మనస్సుతో చూసి తెలుసుకోమని ఖుర్‌ఆన్ ప్రభోదిస్తుంది. తన బోధనలను జాగ్రత్తగా చదివి అర్థం చేసుకుని దాని ద్వారా లభించిన జ్ఞానం, వివేకం, విచక్షణలతో ఒక అభిప్రాయాన్ని ఏర్పరుచుకోమని చెబుతుంది. వివిధ అంశాలను ఖుర్‌ఆన్ ఉదాహరణల సహితంగా వివరిస్తుంది.

దేవుడు లేదా ఈశ్వరుడిగా పిలువబడే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రవర్తన, ఆచారాలను ఖుర్‌ఆన్ లోని మొదటి అధ్యాయమైన సురహ్ అల్ ఫాతిహ మనకు వివరిస్తుంది. ఈ అధ్యాయం దేవుడి గుణగణాలైన దయ, అంతిమ తీర్పు ఇచ్చే లక్షణాలను కీర్తిస్తూ మనకు సరైన మార్గాన్ని చూపమని ఆయనను అభ్యర్థిస్తుంది. దీనికి స్పందనగా సమస్త మానవాళికి మార్గదర్శకాలను తర్వాతి అధ్యాయాల్లో అల్లాహ్ మనకు అందించాడు.

### అల్లాహ్ గురించిన బోధనలు

అల్లాహ్ ఒక్కడే ఆరాధనకు అర్హుడు. ఈ విషయం ఖుర్‌ఆన్‌లో వేర్వేరు చోట్ల ఉదాహరణ సహితంగా చెప్పాడు. ఆయన ఒంటరి వాడు. ఆయనకు భాగస్వామి గానీ, కొడుకు గానీ, కుటుంబం గానీ లేదు. ఆయన సర్వులకు ప్రభువు, ఈ ప్రపంచం మనుగడ కొనసాగేందుకు కారణమైనవాడు, నిర్వాహకుడు, అన్నింటిని సమకూర్చేవాడు, పరిపాలకుడు. అల్లాహ్ ఏకత్వానికి (అఖండత్వం) సంకేతాలుగా ఈ విశ్వం, ప్రకృతిలో ఉన్నవాటిని పరిశీలించమని ఖుర్‌ఆన్ మనల్ని అప్రమత్తం చేస్తుంది. ఖుర్‌ఆన్ ఇందుకు తేనెటీగను ఉదాహరణగా చూపుతుంది. మకరందాన్ని సేకరించి నిల్వచేసి దాన్ని తేనెగా మార్చాలన్న జ్ఞానాన్ని దానికి అల్లాహ్ ఇచ్చాడని చెప్తుంది.

ఈ విశ్వం సౌహార్దానికి, సామరస్యతకు నిదర్శంగా అందులో ఉన్న నక్షత్రాలు, గ్రహాలు, సూర్యచంద్రులు వాటి వాటి కక్ష్యల్లో తిరుగుతున్నాయి. మన కళ్ల ముందు కనిపిస్తున్న ఇవన్నీ అల్లాహ్ ఉనికిని తెలిపే సాక్ష్యాధారాలు. మొత్తం వ్యవస్థ పరిపక్వతతో పని చేయడం అల్లాహ్ ఏకత్వానికి సాక్ష్యం. ఒక పరిపాలకుడి కంటే ఎక్కువ మందికి కూడా సాధ్యం కాని వ్యవహారాలను అల్లాహ్ సమతుల్యంగా చూసుకుంటూ నియంత్రిస్తున్నాడు.

విపత్తు సమయంలో మనం అందరినీ మరచిపోయి, ఆయన స్మరణ మాత్రమే చేస్తాం. ఎందుకంటే ఆయన మన హృదయాలలో ముద్రించబడి ఉన్నాడు. ఇది మన జీవిత అనుభవం. అల్లాహ్ ఆదేశాలను జీవితాంతం పాటిస్తూ ఆయనకు విధేయులైన సేవకులుగా ఉండమని ఖుర్‌ఆన్ మనకు గుర్తు చేస్తుంది.

గాలి, నీరు, అన్ని రకాల ఆహారాలను సృష్టించిన ఆయననే మన అవసరాల కోసం ప్రార్థించాలి. భూమిని గంటకు 71,600 మైళ్ల వేగంతో తిప్పినా మనల్ని ఇక్కడ నిశ్చలంగా ఉంచేది ఆయనే. ఇవన్నీ మనకు బహూకరించిన అల్లాహ్ ఉన్నప్పుడు మనం

ఇతరుల సహాయాన్ని ఎందుకు అర్థించాలని ఖుర్‌ఆన్ ప్రశ్నిస్తున్నది. మనం సహాయం అడగాలనుకున్నవాళ్లకే సహాయం అవసరమైన పరిస్థితి ఉందని వివరిస్తున్నది. మనం జీవితంలో చేసే కర్మలను లెక్కించే గణాంకాధికారి అల్లాహ్. మన జీవితాలపై పూర్తిగా నియంత్రణ కలిగిన సర్వశక్తిమంతుడు ఆయన. మనకు దీవెనలైనా, విపత్తులైనా ఆయన నుంచే వస్తాయి. మన భూత, భవిష్యత్తు, వర్తమానాలు తెలిసింది ఆయన ఒక్కడికే. అల్లాహ్ ఇచ్చిన లక్ష్యాన్ని ప్రకృతి పాటించడం మనం గమనిస్తూనే ఉంటాం. అల్లాహ్ ఆదేశం ప్రకారం ఏ చెట్టు ఆ చెట్టు ఫలాన్నే కాస్తుంది. కాబట్టి దేవుడు ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ ఆయనకు విధేయులుగా ఉండాలి. మనుష్యులు అల్లాహ్ ఇచ్చిన ఆదేశాలను పాటిస్తూ ఆయన ఆదేశాలను అతిక్రమించకుండా, ఆయన ఇచ్చిన స్వేచ్ఛను, వివేకాన్ని దుర్వినియోగ పరచకుండా జీవించాలి.

మన మరణానికి ముందే మనం చేసిన పాపాలకు క్షమాపణ అడగమని ఖుర్‌ఆన్ మనల్ని హెచ్చరిస్తుంది. అల్లాహ్ ఒక్కడే క్షమించగలిగినవాడు. ప్రపంచంలో శాంతి, సామరస్యతలు పరిఢవిల్లేందుకు ఈ వాస్తవాలను అంగీకరించి వాటిని జీవితంలో అమలు చేయడమే ఏకైక పరిష్కారం.

'మీరంతా అల్లాహ్‌కు దాస్యం చేయండి. ఎవరినీ ఆయనకు భాగస్వాములుగా చేయవద్దు'. (4:36)

'అల్లాహ్ దృష్టిలో కేవలం షిర్కు ఒక్కటే క్షమార్హం కానిది'. (4:116)

## జీవితం అంటే చావు, తీర్పు, స్వర్గం/నరకం

జీవితం సృష్టించింది వినోదం కొరకు కాదు. దాని పరమార్థం తెలుసుకోవడం అత్యంత ముఖ్యమైనది. ఈ భూమి మీద మన జీవితం ఏదో ఒక రోజు అంతం కావాల్సిందే. ఈ విషయం అందరికీ తెలిసినా, విస్మరిస్తున్నారు. ఖుర్‌ఆన్ మనల్ని ఎన్నోసార్లు మరణం గురించి, అల్లాహ్ తన తీర్పు వెలువరించే దినం గురించి గుర్తు చేస్తూ ఉంటుంది. ఈ నేపథ్యంలో దేవుడిని గుర్తించి, ఆయన ఆదేశాలకు అనుగుణంగా జీవితాన్ని గడిపి మంచి పేరు తెచ్చుకోవాలి. అలా చేస్తే మనం చేసిన పనులకు గాను దేవుడు తీర్పు వెలువరించిన రోజున మనం నరకానికి కాకుండా స్వర్గానికి వెళతాం. ఆ సమయంలో మనం అల్లాహ్‌తో మాత్రమే ఉంటాం. ఆ రోజు మనిషి దేవుడి నిర్ణయం నుంచి తప్పించుకోలేడు.

'ఎవరూ ఎవరికీ ఏమాత్రం తోడ్పడలేని, ఎవరి సిఫారసూ అంగీకరించబడని, పరిహారం తీసుకుని ఎవరినీ విడుదల చెయ్యని, అపరాధులకు సహాయం ఎక్కడ నుండీ లభించని ఆ దినానికి మీరు భయపడండి'. (2:48)

'మానవులు చేజేతులా సంపాదించుకున్న దాని ఫలితంగానే నేలపైనా నీటిలోనూ కల్లోలం చెలరేగింది' (30:41)

దుష్కర్మలంటే అవినీతి, యుద్ధాలు, హింస, హత్యలు, దౌర్జన్యాలు. అల్లాహ్ బోధనలు పాటించడం ద్వారా, సత్కార్యాల ద్వారా వీటిని పారద్రోలవచ్చు. ప్రత్యేకంగా అంతిమ దినానికి భయపడి మనల్ని మనం దేవుడికి సమర్పించుకోవడం ద్వారానూ వీటిని పారద్రోలవచ్చు.

"ఎండిపోయిన నేలను మీరు చూస్తున్నారు, తరువాత మేము దానిపై వర్షం కురిపించగానే, అకస్మాత్తుగా అది పులకరిస్తుంది, ఉబుకుతుంది. ఇంకా అది అన్ని రకాల మనోహరమైన మొక్కలను మొలకెత్తించటం ప్రారంభిస్తుంది". (22:5-6)

మనం చేసే చిన్న, పెద్ద కర్మల ఫలితాలన్నీ ఈ జన్మలోనే ప్రతిఫలిస్తాయి. ఇవన్నీ మనకు జీవితానుభవమే. ఈ నేపథ్యంలో అందరినీ ఒక న్యాయస్థానానికి రప్పించి విచారణ జరిపి వారి వారి కర్మల ఫలితాలకు అనుగుణంగా బహుమానం ఇవ్వాలా లేదా దండన విధించాలా అనేది అల్లాహ్ నిర్ణయిస్తాడు. అన్నింటినీ వినే, చూసే ఆయన ఇచ్చే తీర్పు అందరూ శిరసావహించాల్సిందే.

షైతాన్ ప్రజలను ఉద్రేకపరిచి వారిని తప్పు ద్రోవ పట్టించేందుకు ప్రయత్నిస్తాడు. ఈ నేపథ్యంలో ఈ సృష్టి ఆరంభం నుంచి మానవాళికి మార్గదర్శకత్వం వహించేందుకు ప్రవక్తల ప్రభవన ఏర్పాటు అల్లాహ్ చేశాడు. ఈ ప్రవక్తల గాథలు ఖుర్‌ఆన్‌లో కానవస్తాయి. నూహ్, ఇబ్రాహీం, లూత్, సాలిహ్, యూసుఫ్, మూసా, దావూద్, సులైమాన్ అలైహిముస్సలాం మొదలగు ప్రవక్తల గాథలు ఇందులో ఉన్నాయి. వీరంతా మానవాళిని మంచి మార్గంలో నడిపించడానికి తమ శాయశక్తులా కృషి చేశారు. ఇదే క్రమంలో వారు ఎన్నో సవాళ్లను, దౌర్జన్యాలను ఎదుర్కొన్నారు. కొందరు వారి సందేశాలను అనుసరించారు, మరికొందరు అనుసరించ లేదు. కొందరు వారిని చంపడానికి సైతం ప్రయత్నించారు. ప్రవక్తలు ఎదుర్కొన్న సవాళ్లను, విపత్తులను ఖుర్‌ఆన్ ప్రముఖంగా ప్రస్తావించింది. అపారమైన సంపద, సైన్యం కలిగిన విస్తారమైన సామ్రాజ్యాలు ఎలా విధ్వంసానికి గురయ్యాయో ప్రపంచమంతా పర్యటించి తెలుసుకోమని ఖుర్‌ఆన్ చెబుతుంది. ఈజిప్ట్ లో ఫిర్‌ఔన్ అవశేషాలను అల్లాహ్ ఇప్పటికీ భద్రపరిచాడు. తనను తాను అల్లాహ్‌గా ప్రకటించుకుని ప్రవక్త మూసా (అ), ఆయన విశ్వాసులను అంతం చేయడానికి ప్రయత్నించినవారి అవశేషాలను మనం ఈనాటికీ చూడవచ్చు. ❖

# తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ (రిజిస్టర్డ్) ఇస్లామీ సాహిత్యం - వివరాలు

| పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|
| **ఖుర్‌ఆన్ (Quran)** | | |
| 01. దివ్యఖుర్‌ఆన్ | 14 | 375 |
| 02. ఖుర్‌ఆన్ అవగాహనకు మూలసూత్రాలు | 32 | 25 |
| 03. అల్ ఫాతిహా | 52 | 12 |
| 04. దివ్య ఖుర్‌ఆన్ 30వ భాగం | 57 | 40 |
| 05. ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-10 | 87 | 300 |
| 06. ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-1 | 131 | 200 |
| 07. ఖుర్‌ఆన్ దైవ గ్రంథం | 137 | 20 |
| 08. **The Holy Quran is Infallabil (English)** | 173 | 150 |
| 09. దివ్య ఖుర్‌ఆన్ భావానువాదం | 216 | 200 |
| 10. ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-2 | 218 | 250 |
| 11. ఖుర్‌ఆన్ గమ్యపథం | 222 | 15 |
| 12. దివ్య ఖుర్‌ఆన్‌లోని పారిభాషికాలు | 242 | 50 |
| 13. ఖుర్‌ఆన్ వెలుగు | 253 | 25 |
| 14. ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-4 | 260 | 250 |
| 15. ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-5 | 272 | 250 |
| 16. ఖుర్‌ఆన్ సౌరభాలు | 278 | 160 |
| 17. ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-6 | 286 | 350 |
| 18. దివ్యఖుర్‌ఆన్ పరిచయం | 288 | 100 |
| 19. ఖుర్‌ఆన్ అవగాహనం-సూరె నూర్ | 294 | 100 |
| 20. ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-7 | 296 | 350 |
| 21. దివ్యఖుర్‌ఆన్ కుటుంబ వ్యవస్థ | 298 | 30 |
| 22. ఖుర్‌ఆన్ వెలుగులో యువకులు | 301 | 75 |
| 23. ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి- 8 | 308 | 400 |
| 24. ఖుర్‌ఆన్ అవగాహనం - సంపుటి-3 | 1249 | 300 |
| 25. **E- Quran (M.P.3` Software CD)** | 8002 | 30 |
| **హదీసు పుస్తకాలు (Hadees Books)** | | |
| 26. హదీసు వెలుగు | 77 | 175 |
| 27. ప్రవక్త ప్రవచనం | 80 | 100 |
| 28. మాటల ముత్యాలు | 98 | 40 |
| 29. సూక్తి శతకం (పద్యరూపం) | 176 | 15 |
| 30. హదీసు ప్రబోధిని-1 | 195 | 150 |
| 31. సహీహ్ బుఖారీ-1 | 279 | 300 |
| 32. సహీహ్ బుఖారీ-2 | 287 | 250 |
| **32ఎ. సహీహ్ బుఖారీ-3** | **334** | **400** |
| 33. ఉన్నత వ్యక్తిత్వానికి ఉత్తమ గుణాలు | 295 | 25 |
| **ప్రవక్త ముహమ్మద్ (స) జీవితం (Seerath Books)** | | |
| 34. మహాప్రవక్త ముహమ్మద్ (స) | 13 | 150 |
| 35. హేతువు కాంతిలో దైవప్రవక్త (స) | 18 | 20 |
| 36. ఆదర్శమూర్తి | 21 | 25 |
| 37. దివ్య ఖుర్‌ఆన్ ముహమ్మద్ (స) రచనకాదు | 23 | 12 |
| 38. ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ | 73 | 30 |
| 39. దివ్య గ్రంథంలో దైవప్రవక్త | 81 | 10 |
| 40. ప్రియ ప్రవక్త | 91 | 25 |
| 41. ఎడారి పువ్వు | 125 | 150 |
| 42. మానవ మహోపకారి ముహమ్మద్ (స) (చిన్నది) | 138 | 15 |
| 43. మిలాద్ ఉన్ నబీ (స) | 162 | 8 |
| 44. ప్రవక్త పలుకులు - జరిగిన సంఘటనలు | 169 | 15 |
| 45. భారతీయ ధార్మిక గ్రంథాల్లో మహనీయ ముహమ్మద్ (స) | 237 | 40 |
| 46. మానవ మహోపకారి ముహమ్మద్ (స) (పెద్దది) | 269 | 150 |
| 47. ముహమ్మద్ (స) అందరి కోసం | 280 | 40 |
| 48. Muhammad The Prophet of Islam(PBHU)-English | 293 | 20 |
| 49. ప్రవక్త జీవితం - ఆదర్శ దృశ్యమాలిక | 246 | 35 |
| 50. ప్రియ ప్రవక్త(స) విశిష్ట వ్యక్తిత్వం | 300 | 30 |
| 51. అందరి ప్రవక్త ముహమ్మద్ (స) | 310 | 30 |
| **జీవిత చరిత్రలు (Life Histories)** | | |
| 52. దైవప్రవక్తలు - 1 | 7 | 15 |
| 53. దైవప్రవక్తలు - 2 | 39 | 15 |
| 54. దైవప్రవక్తలు - 3 | 40 | 15 |
| 55. దైవప్రవక్తలు - 4 | 42 | 30 |
| 56. ప్రవక్త సందేశం | 56 | 25 |
| 57. హజ్రత్ ఉమర్ ఫారూఖ్-యె-ఆజం (రజి) | 109 | 35 |
| 58. హజ్రత్ ఉస్మాన్ గని (రజి) | 115 | 20 |
| 59. ప్రవక్త వారి ప్రాణ మిత్రులు | 118 | 35 |
| 60. హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) | 119 | 25 |
| 61. హజ్రత్ అలీ (రజి) | 120 | 25 |
| 62. దైవ దౌత్యం ముగింపు | 123 | 30 |
| 63. హజ్రత్ ఆయెషా సిద్దీఖా (ర.అన్హా) | 126 | 40 |
| 64. హజ్రత్ ఇమామ్ హుసైన్ (రజి) | 145 | 12 |
| 65. ఒయాసిస్సు | 208 | 36 |
| 66. ప్రవక్త (స) కుమార్తెలు | 284 | 25 |
| **జమాఅతె ఇస్లామీ హింద్ ఉద్యమ సాహిత్యం (History of J.I.H)** | | |
| 67. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 1 | 83 | 40 |
| 68. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 2 | 94 | 35 |
| 69. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 3 | 114 | 80 |
| 70. జమాఅతె ఇస్లామీ హింద్ ప్రాధాన్యతలు | 122 | 15 |
| 71. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 5 | 192 | 80 |
| 72. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 4 | 197 | 50 |
| 73. జమాఅతె ఇస్లామీ హింద్ సందేశం భారత దేశం భవిష్యత్తు | 214 | 14 |
| 74. సత్యధర్మంలో సంఘ జీవనం | 255 | 35 |
| 75. ఇస్లామీయ ఉద్యమం | 258 | 80 |
| 76. ఇస్లామీయ ఉద్యమం, కార్యకర్తలసంబంధాలు | 263 | 30 |
| 77. ఇస్లామీయ ఉద్యమం, విజయానికి సోపానాలు | 265 | 35 |
| **సందేశ సాహిత్యం (Dawa Literature)** | | |
| 78. ధర్మ సంస్థాపనం | 1 | 25 |
| 79. ఇస్లాం పరిచయం | 2 | 25 |
| 80. ఇస్లాం వాస్తవికత (ఖుత్బాత్-2) | 4 | 25 |
| 81. మరణానంతర జీవితం | 12 | 15 |
| 82. శ్రేయస్కర మార్గం | 15 | 25 |
| 83. కారుణ్య వ్యవస్థ | 24 | 25 |
| 84. ఇదియే ఇస్లాం | 27 | 90 |
| 85. యదార్థమేది? | 28 | 15 |
| 86. లోకశాంతి | 30 | 15 |
| 87. దైవ నియమావళి | 31 | 12 |
| 88. ఇస్లామీ మతధర్మం | 37 | 20 |
| 89. సత్యధర్మం | 38 | 25 |
| 90. నేను ఆరాధించే ఇస్లాం | 41 | 60 |
| 91. సాక్ష్యం మానవాళి సమక్షంలో | 43 | 25 |
| 92. ధర్మపథంలో జీవన రథం | 51 | 18 |
| 93. నిర్మాణం - విచ్ఛిన్నం | 53 | 25 |
| 94. ప్రభువు పిలుస్తున్నాడు | 71 | 60 |
| 95. మానవులంతా ఒక్కటే | 89 | 20 |
| 96. మానవ సేవ | 92 | 15 |
| 97. సామాజిక న్యాయం | 96 | 10 |
| 98. భారతీయ సమాజంలో పరమత సహనం | 100 | 30 |
| 99. భారత దేశంలో ఇస్లాం సందేశం | 104 | 35 |
| 100. సత్యాన్వేషణ | 106 | 25 |
| 101. మానవుల్లో సోదర భావం | 110 | 15 |
| 102. శాంతి ఎలా స్థాపించబడుతుంది? | 111 | 30 |
| 103. ఇస్లాం అధ్యయనం ఎందుకు చేయాలి? | 112 | 15 |
| 104. సత్య సందేశం - ముస్లిమేతరులు | 168 | 20 |
| 105. ఇస్లాం ధ్యేయం ఏమిటి? | 182 | 30 |
| 106. ఇస్లామీయ వ్యవస్థలో ముస్లిమేతరులహక్కులు | 189 | 25 |
| 107. ఏకేశ్వరవాదమంటే? | 202 | 20 |
| 108. ఏకేశ్వరవాద మౌలిక భావన | 281 | 40 |
| **దళితులు - ఇస్లాం (Dalit-Islam)** | | |
| 109. అంటరానితనం | 25 | 2 |
| 110. దళితులసముద్ధరణ - ఇస్లాం | 200 | 50 |

| పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|
| **బాలల సాహిత్యం (Children's Literature)** | | |
| 111 ఖుర్‌ఆనీ గాథలు | 9 | 10 |
| 112. నీతి కథలు - 1 | 33 | 15 |
| 113. నీతి కథలు - 2 | 34 | 15 |
| 114. నీతి కథలు - 3 | 44 | 20 |
| 115. నీతి కథలు - 4 | 45 | 20 |
| 116. విరిసిన మొగ్గలు | 50 | 10 |
| 117. ప్రియమైన అమ్మకు | 60 | 10 |
| 118. తీర్పులు | 62 | 20 |
| 119. ఈ తల్లి ఒడిలో | 63 | 15 |
| 120. మహనీయులబాట-1 | 66 | 35 |
| 121. మహనీయులబాట-2 | 67 | 35 |
| 122. మణిహారం -1 | 68 | 12 |
| 123. మణిహారం - 2 | 69 | 15 |
| 124. ఇస్లాం ప్రబోధిని - 1 | 86 | 55 |
| 125. ఇస్లాం ప్రబోధిని - 2 | 99 | 60 |
| 126. ఇస్లాం ప్రబోధిని - 3 | 108 | 80 |
| 127. బాలశ్రామికులు | 121 | 10 |
| 128. ఇస్లాం ప్రబోధిని - 4 | 127 | 80 |
| 129. బాలలసంవత్సరం - ఇస్లామీ సందేశం | 171 | 10 |
| 130. బాలబాలికలకు ఖుర్‌ఆన్ పరిచయం | 185 | 30 |
| 131. బాలబాలికలు - ఇస్లాం పరిచయం | 212 | 30 |
| 132. భోలా భయ్యా | 217 | 15 |
| 133. బాలబాలికలకు మంచి కథలు | 221 | 25 |
| 134. బాలవనం | 268 | 80 |
| 135. బుష్రా ఉత్తరాలు | 8003 | 5 |
| 136. దానా హకీం | 135 | 25 |
| **చరిత్ర (History)** | | |
| 137. షహీద్-యె-ఆజం అష్ఫాఖుల్లా ఖాన్ | 140 | 40 |
| 138. మైసూర్ పులి - టిప్పు సుల్తాన్ | 141 | 40 |
| 139. భారత స్వాతంత్రోద్యమం - ముస్లిములు | 142 | 40 |
| 140. భారత స్వాతంత్ర్యోద్యమం - ముస్లిం మహిళలు | 150 | 160 |
| 141. భారత స్వాతంత్ర్యోద్యమం - ముస్లిం యోధులు-1 | 174 | 200 |
| 142. భారత స్వాతంత్ర్యోద్యమం-ముస్లిం ప్రజా పోరాటాలు | 175 | 100 |
| 143. మత సామరస్యం - ఔరంగజేబ్ | 203 | 40 |
| 144. 1857 - ముస్లిములు 1857 | 219 | 150 |
| 145. భారత దేశ సంస్కృతిపై ఇస్లాం, ముస్లింల ప్రభావం | 262 | 35 |
| **మహిళలసాహిత్యం (Women Literature)** | | |
| 146. పరదా ప్రగతికి ప్రతిబంధకమా? | 20 | 15 |
| 147. మహిళలఉపాధి - పరిధులు, అవసరాలు | 165 | 15 |
| 148. మగువలమాటలు | 188 | 30 |
| 149. మర్యం జమీలాతో ఇంటర్వ్యూ | 198 | 15 |
| 150. మహిళలు - మస్జిద్ | 223 | 15 |
| 151. భారత నారి | 226 | 16 |
| 152. ఇస్లామీయ ఉద్యమంలో మహిళలు | 256 | 15 |
| 153. పరదా | 261 | 100 |
| 154. ఇస్లాంలో మహిళలు | 276 | 35 |
| 155. ఇస్లాంలో మగువ | 311 | 70 |
| **కుటుంబ జీవితం (Family Life)** | | |
| 156. నికాహ్ ప్రసంగం | 26 | 10 |
| 157. దాంపత్య నియమాలు | 139 | 20 |
| 158. భ్రూణ హత్యలు | 151 | 12 |
| 159. బహుభార్యాత్వం-ఎప్పుడు? ఎందుకు? | 152 | 25 |
| 160. వివాహ సంబంధాలఎంపిక ఎలా చేయాలి? | 153 | 12 |
| 161. ఉమ్మడి కుటుంబం - ఇస్లాం | 154 | 15 |
| 162. వివాహ సంబంధాలు - అసమానతా భావాలు | 155 | 12 |
| 163. తలాఖ్ | 156 | 20 |
| 164. లింగ వివక్ష | 157 | 12 |
| 165. సంతానానికి శిక్షణ | 158 | 15 |
| 166. వివాహాలు - దుబారా ఖర్చులు | 159 | 15 |
| 167. కట్న కానుకలు - వారసులఆస్తిహక్కులు | 164 | 15 |
| 168. లైంగిక సంబంధాలు - ప్రకృతి నియమాలు | 172 | 35 |
| 169. తల్లిదండ్రులు, సంతానం - హక్కులు, బాధ్యతలు | 177 | 25 |
| 170. బాల్య వివాహాలు ఇస్లామ్ | 230 | 12 |
| 171. ఇస్లాంలో భరణం | 243 | 25 |
| 172. ఇస్లాంలో నికాహ్ భావన | 267 | 25 |
| **రమజాన్ (Ramadan Books)** | | |
| 173. రమజాన్ శుభాలకు అర్హులు | 148 | 12 |
| 174. రమజాన్ సత్కార్యాలసమాహారం | 149 | 30 |
| 175. రమజాన్‌కు స్వాగతం | 181 | 25 |
| 176. రమజాన్ ఉపవాసాలు | 186 | 30 |
| 177. ఆధ్యాత్మిక ప్రక్షాళన - రోజా | 306 | 120 |
| **హజ్జ్(Hajj)** | | |
| 178. హజ్జ్ పరమార్థం | 133 | 10 |
| 179. త్యాగనిరతి | 199 | 10 |
| 180. హజ్జ్ యాత్ర | 238 | 40 |
| **ఆర్థిక అంశాలు (Economical Matters)** | | |
| 181. పెట్టుబడిదారీ, సామ్యవాదం, ఇస్లాం | 61 | 15 |
| 182. మానవుని ఆర్థిక సమస్యలు-ఇస్లామీయ పరిష్కారం | 206 | 30 |
| 183. బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్ రంగాలు - ఇస్లాం | 229 | 20 |
| 184. ఆధునిక యుగంలో వడ్డీపై నిషేధం సాధ్యమా? | 257 | 35 |
| 185. వడ్డీ కీడు | 259 | 35 |
| 186. ఆధునిక ఆర్థిక సిద్ధాంతాలు | 8004 | 12 |
| **వివిధ అంశాలపై ఇస్లామీయ సాహిత్యం (Other Literature)** | | |
| 187. నమాజ్ | 5 | 20 |
| 188. ధర్మపథం | 8 | 15 |
| 189. ముఖ్య హితవులు | 10 | 25 |
| 190. కలిమ-యె-తయ్యిబా అర్థం | 16 | 15 |
| 191. ఈమాన్ వాస్తవికత (ఖుత్బాత్-1) | 17 | 35 |
| 192. ఇస్లాం మరియు అజ్ఞానం | 19 | 20 |
| 193. మతము-రాజకీయం | 29 | 10 |
| 194. ఇస్లాం శిక్షణ | 35 | 40 |
| 195. ఆరాధనలు | 36 | 30 |
| 196. ఇస్లాం రాజకీయ సిద్ధాంతం | 46 | 25 |
| 197. భవబంధాలు మోక్షానికి ప్రతిబంధకాలా? | 47 | 10 |
| 198. సందేహాలు - సమాధానాలు | 49 | 100 |
| 199. జుమా ప్రసంగాలు | 54 | 150 |
| 200. ముస్లిం పర్సనల్ లా | 58 | 35 |
| 201. ఇస్లాం దృష్టిలో మద్య నిషేధం | 64 | 25 |
| 202. ఇస్లాం అపార్థాలమబ్బుల్లో | 65 | 200 |
| 203. నమాజ్ పుస్తకం | 70 | 25 |
| 204. సంకెళ్ళు | 72 | 60 |
| 205. వెన్నెలతెరలు | 74 | 75 |
| 206. ఆరాధనలవాస్తవికత (ఖుత్బాత్-3) | 75 | 35 |
| 207. ఇస్లామీయ జీవన సరళి | 76 | 175 |
| 208. జకాత్ వాస్తవికత (ఖుత్బాత్-4) | 78 | 25 |
| 209. హజ్ వాస్తవికత (ఖుత్బాత్-5) | 79 | 35 |
| 210. మానవ హక్కులు | 82 | 15 |
| 211. దైవదాస్యమే మానవ ఔన్నత్యం | 84 | 15 |
| 212. జాతీయ సమైక్యత | 85 | 10 |
| 213. బైబిల్‌లో ముహమ్మద్ (స) | 88 | 25 |
| 214. మానవులు - సమస్యలు | 90 | 40 |
| 215. దైవ మార్గంలో సతత సమరం - జిహాద్ | 93 | 15 |
| 216. టెర్రరిజం - ఇస్లామీయ బోధనలు | 95 | 18 |
| 217. హజ్రత్ సాలమ్ (రజి) | 97 | 8 |
| 218. ఇస్లాం పరిభాషలో జిహాద్ | 101 | 70 |
| 219. నవయుగం - నవతరం | 102 | 15 |
| 220. రండి! ఈ ప్రపంచాన్ని మార్చేద్దాం | 103 | 25 |
| 221. ఇస్లాం ఉగ్రవాదానికి వ్యతిరేకం | 105 | 30 |
| 222. పరలోక భావన భారతీయ సంప్రదాయాలు | 107 | 25 |
| 223. అమెరికాలో నవముస్లింలవాస్తవ గాథలు | 113 | 15 |
| 224. నిన్ను నీవు తెలుసుకో | 116 | 15 |

| పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|
| 225. స్వీయ సంస్కరణ | 117 | 15 |
| 226. ధర్మపథంలో అవరోధాలు | 124 | 12 |
| 227. మధురమైన మాటలు | 128 | 10 |
| 228. ఖుర్ఆన్ 24 ఆయత్‌లు అభ్యంతరాలు | 129 | 15 |
| 229. తూర్పుతావి | 130 | 30 |
| 230. ఒక మనిషి, రెండు వైఖరులు | 132 | 15 |
| 231. క్యాంపస్ గైడ్ | 134 | 50 |
| 232. తెలుగు అధికార భాష కావాలంటే? | 136 | 40 |
| 233. ప్రపంచ మతాలు - ఇస్లాం | 143 | 50 |
| 234. మేరాజ్ యాత్ర - సందేశం | 144 | 20 |
| 235. ఒడి నుండి సమాధి వరకు | 146 | 25 |
| 236. అంతరిక్ష అధ్యయనం - దివ్య ఖుర్ఆన్ | 147 | 150 |
| 237. దిక్సూచి - విజయపథానికి | 160 | 100 |
| 238. జాతి నిర్మాణంలో నైతిక విలువలు | 161 | 15 |
| 239. యదార్థాలఅద్దంలో కామన్ సివిల్ | 163 | 25 |
| 240. దైవ సాన్నిధ్యం కోసం ఏం చేయాలి? | 166 | 10 |
| 241. మహాప్రవక్త సహచరులు - సందేశ సరళి | 167 | 20 |
| 242. ఇస్లామీ ఉద్యమం - కార్యకర్తలు | 170 | 15 |
| 243. ఇస్లాం సుశిక్షణా వ్యవస్థ | 178 | 25 |
| 244. విపులా చ పృథ్వీ | 179 | 70 |
| 245. ఉర్దూ సాహిత్యం | 180 | 100 |
| 246. శిక్షణకు తొలి మెట్టు | 183 | 20 |
| 247. విజయానికి ఏకైక మార్గం ఇస్లాం | 184 | 15 |
| 248. సాహిత్యం, వాద వివాదాలు | 187 | 18 |
| 249. మానవ సేవ - దైవదాస్యం | 190 | 15 |
| 250. బర్జఖ్ (పితృలోకం) | 191 | 35 |
| 251. మద్రాసు ప్రసంగం | 193 | 18 |
| 252. ముస్లిం వేడుకోలు | 194 | 50 |
| 253. పరిస్థితులు - మన బాధ్యతలు | 196 | 12 |
| 254. సందేశ ప్రచార ఉపాయం | 201 | 100 |
| 255. ఇస్లాం వెలుగులో సామాజిక న్యాయం | 204 | 12 |
| 256. దైవప్రవక్త (స) సందేశసరళి - మన బాధ్యతలు | 205 | 25 |
| 257. ఇస్లాంలో బహుదైవారాధన లేదు | 207 | 20 |
| 258. ఇస్లాంపై విమర్శలు, జవాబులు | 209 | 60 |
| 259. నెలవంక | 210 | 86 |
| 260. మరణం నుండి మట్టిపాలయ్యేదాక | 213 | 20 |
| 261. కందక సంకేతాలు | 215 | 40 |
| 262. ధర్మప్రవేశంలో నిర్బంధం లేదు | 220 | 25 |
| 263. ఇస్లాం మార్గం | 224 | 100 |
| 264. మహావృక్షాలు (మౌలానా మౌదూది గృహస్థ జీవితం) | 225 | 30 |
| 265. ఇస్లాం సందేశం - నియమ నిబంధనలు | 227 | 15 |
| 266. ఇస్లాం పిలుపు | 228 | 120 |
| 267. సందేశ కార్యకలాపాలకు మార్గదర్శక సూత్రాలు | 231 | 30 |
| 268. 99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు | 232 | 85 |
| 269. ఇస్లాం ఆవశ్యకత | 240 | 40 |
| 270. ప్రియమైన మీకు | 241 | 20 |
| 271. సత్యధర్మంలో సమతాభావం | 244 | 60 |
| 272. సక్సెస్ సూక్తులు | 245 | 30 |
| 273. పూలరెమ్మ | 247 | 30 |
| 274. ఉద్యమంలో స్తబ్దత | 249 | 50 |
| 275. ఇస్లాం ప్రాముఖ్యత - హిందూ ధర్మం దృష్ట్యా | 250 | 20 |
| 276. ఒక చిన్న మాట | 251 | 12 |
| 277. యువత సమస్యలు - పరిష్కారాలు | 252 | 100 |
| 278. విశ్వాస మాధుర్యం | 254 | 35 |
| 279. ధర్మసంస్థాపనం మన బాధ్యత | 264 | 70 |
| 280. బహుదూరపు బాటసారి | 266 | 30 |
| 281. మానవ హక్కుల రక్షణ- ఇస్లాం | 270 | 90 |
| 282. అనుబంధాలు | 271 | 90 |
| 283. ఇస్లాం ఉగ్రవాదమా? ఆదర్శవాదమా? | 273 | 70 |
| 284. ఇస్లాం సంస్కృతీ సౌరభాలు | 274 | 100 |
| 285. సత్యాన్ని తెలుసుకో | 275 | 20 |
| 286. యేసుక్రీస్తు ఈసా (అలై) అందించిన శుభవార్త | 277 | 30 |
| 287. స్త్రీ పురుష సమానత్వం | 282 | 30 |
| 288. ఇస్లామీయ సంస్కృతి | 283 | 15 |
| 289. ఇస్లామీయ వ్యక్తిత్వం | 289 | 200 |
| 290. **Sang-e-Meel (Urdu)** | 290 | 200 |
| 291. ఇస్లామేతర రాజ్యం- ముస్లిములు | 291 | 50 |
| 292. శ్రేష్ఠసమాజం గమనం-గమ్యం | 299 | 50 |
| 293. షిర్క్ వాస్తవికత | 304 | 120 |
| 294. మనిషీ! నీ సృష్టికర్తను తెలుసుకో! | 305 | 100 |
| 295. మారూఫ్ వ మున్కర్ | 307 | 200 |
| 296. ఇస్లామీ ధర్మావగాహన | 1210 | 130 |
| 297. ముస్లిం పర్సనల్ లా నైతిక & న్యాయ సమస్యలు<br>ముస్లిం మహిళల సమస్యలు - పరిష్కారాలు | ---- | 30 |
| 298. ఆలోచించడం నేరం కాదు | 309 | 70 |
| 300. అందరి ప్రవక్త ముహమ్మద్ | 310 | 30 |
| 301. ఇస్లాంలో మగువ | 311 | 70 |
| 302. ఇస్లాం ప్రబోధిని (నర్సరీ) | 312 | 35 |
| 303. ఇస్లాం ప్రబోధిని (జూనియర్ కె.జి) | 313 | 35 |
| 304 ఇస్లాం ప్రబోధిని (సీనియర్ కె.జి) | 314 | 35 |
| 305 ఇస్లాం ప్రబోధిని (1వ తరగతి) | 315 | 35 |
| 306 ఇస్లాం ప్రబోధిని (2వ తరగతి) | 316 | 35 |
| 307 ఖుర్ఆన్ వైశిష్ట్యాలు | 317 | 60 |
| 318 రండి! నిజ ఆరాధ్య దైవాన్ని కలుసుకోండి! | 318 | 120 |
| 319 ఆలోచనలు | 319 | 200 |
| 320 విశ్వాసుల మాతృమూర్తి సయ్యిదా ఖదీజా (ర.అ) | 320 | 480 |
| 321 ఖుర్ఆన్ అవగాహనం (9వ సంపుటి) | 321 | 400 |
| 322 Islamiyat (**Nursery)** | 322 | 30 |
| 323 Islamiyat (Junior K.G.) | 323 | 35 |
| 324 Islamiyat (Senior K.G.) | 324 | 35 |
| 325 Islamiyat (Class - 1) | 325 | 50 |
| 326 Islamiyat (Class - 2) | 326 | 50 |
| 327 ఇస్లాం ప్రాథమిక శిక్షణ | 327 | 40 |
| 328 ఇస్లాం కీ బునియాదీ తాలీమ్ (ఉర్దూ) | 328 | 40 |
| 329 ఉజ్వల తారలు | 329 | 300 |
| 330 తెలుగు వర్ణమాల | 330 | 150 |
| 331 భాషణ | 331 | 100 |
| 332 ఎంత అద్భుతం ఈ ఖుర్ఆన్ | 332 | 50 |
| **333 విశ్వాసుల మాత సయ్యిదా ఆయిషా (ర.అ.)** | **333** | **300** |
| **334 సహీహ్ బుఖారి (3వ భాగం)** | **334** | **400** |
| **335 వృద్ధాప్యం నివారణోపాయం** | **335** | **80** |
| **336 ముస్లిం మహిళల హక్కులు** | **336** | **180** |
| **337 ప్రవక్త ముహమ్మద్ (స) ఉపాధ్యాయునిగా...** | **337** | **40** |
| **338 ఇస్లామీయ విద్యా సిద్ధాంతం** | **338** | **40** |
| **339 సహీహ్ బుఖారి (4వ భాగం)** | **339** | **400** |
| **340 జమాఅతె ఇస్లామీ హింద్ నిబంధనావళి** | **340** | **40** |
| **341 మానవాళికి మార్గదర్శి ప్రవక్త ముహమ్మద్ (స)** | **341** | **30** |
| **342 ఇస్లామీయ పరిభాషలో జిహాద్ (2వ బాగం)** | **342** | **200** |
| **343 మరో జీవితం** | **343** | **40** |
| **344 మారుతున్న ప్రపంచం ఇస్లామీయ ఆలోచనా విధానం** | **344** | **200** |
| **345 సహీహ్ బుఖారి (5వ భాగం)** | **345** | **450** |
| **346 హదీసు పరిమళం (1-8 భాగాల సెట్)** | | **2,820** |
| **347 ఖుర్ఆన్ పదాల అర్థాలు (అరబీ & ఉర్దూ)** | | **600** |
| **348** మానవ మహోపకారి ముహమ్మద్ (స) (మౌలానా ఖాలిద్ సైఫుల్లా రహ్మానీ) | | **100** |
| **349 ఓ మిత్రమా నీ జీవిత పయనమెటు?** | **346** | **25** |
| **350 ఖుర్ఆన్ జీవన కళ** | **347** | **60** |
| **351 ఆదర్శమూర్తి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్** | **348** | **400** |
| **352 ఇస్లామీయ ఉద్యమం మహిళలు** | **349** | **180** |
| **353** సత్యధర్మ సమభావన వాస్తవికత | **350** | **60** |
| **354** హిజాబ్ (బురఖా) | **351** | **30** |
| **355** మహిళల శ్రమదోపిడి | **352** | **30** |
| **356** మనిషి నీ పుట్టుక ఎంత అద్భుతం | **353** | **30** |
| **357** ముహమ్మద్ ప్రవక్త (సఅసం) చూపిన జీవని, ప్రబోధనలు | **354** | **30** |

Bank Details: **TELUGU ISLAMIC PUBLICATIONS TRUST**
**Central Bank of India, Noor Khan Bazar Branch, Hyderabad**
**A/c. No. 1042789779 IFSC Code. CBIN0282407**
**మరిన్ని వివరాలకు సంప్రదించండి: ✆ 9700255736 , 9490627650**

Edited, Printed & Published by S.M. Mallick on behalf of Telugu Islamic Publications, Typeset at "Geeturai Graphics", Printed at Cosmic Printers, Lakkadkot, Hyderabad-2, RNI R.No.37796/81, Postal Regn. No.HSE/422/2023-2025 Phone: 24564583. **e-mail : geeturaiweekly@gmail.com**